ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 27-04- 2024 సంపుటి: 15 , సంచిక: 25, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## నేను రాజీనామాతో వచ్చా..
# రేవంత్ ఎక్కడ?

### మేధావుల చేతికి రాజీనామా లేఖ అందిస్తున్నా
### ఆగస్టు 15లోగా రుణ మాఫీతోపాటు 6 గ్యారెంటీలను
### ఈ సర్కారు అమలు చేస్తే..వాళ్లే స్పీకర్‌కు ఇవ్వొచ్చు: హరీశ్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి): రుణమాఫీపై సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు శుక్రవారం రాజీనామా లేఖతో గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు భారీగా గన్‌పార్కు వద్దకు చేరుకోగా.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. అనంతరం అమరువీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా లేఖతో అమరుల స్థూపం వద్దకు వచ్చానన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని భావిస్తే సీఎం కూడా గన్‌పార్క్ వద్దకు రావాలని డిమాండ్ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రభుత్వాన్ని కూల్చే
# కుట్రలు



### వాటిని సోషల్ మీడియా వారియర్స్ తిప్పికొట్టాలి

### ఇక్కడ కేసీఆర్‌ను ఓడించి సెమీఫైనల్‌లో గెలిచాం
### కేంద్రంలో నరేంద్ర మోదీని ఓడించడం ఫైనల్స్
### కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌తో రేవంత్
### మోదీ కాలనాగు లాంటోడు.. పగ పడతాడు
### రిజర్వేషన్లు పోవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి
### జహీరాబాద్ జనజాతర సభలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి): సోషల్ మీడియా వారియర్స్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ హరీశ్‌రావుకు అమరవీరుల స్తూపమే గుర్తుకువస్తుందన్నారు. అమరవీరుల స్తూపాన్ని తన మోసానికి ముసుగులా హరీశ్‌రావు మార్చుకున్నారని విమర్శించారు. ఇన్నాళ్లుగా ఆయన ఎప్పుడైనా అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లారా? అని ప్రశ్నించారు. "హరీశ్‌రావు అతితెలివి ప్రదర్శిస్తున్నడు. చాంతాడంత లేఖను రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నడు. తన మామ చెప్పిన సీస పద్యాన్నంతా లేఖలో రాసుకొచ్చిండు. రాజీనామా లేఖ అలా ఉండదు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖ లేకపోతే ఆ రాజీనామా చెల్లదు. ఆయన తెలివి మోకాళ్ల నుంచి అరికాళ్లలోకి జారినట్టుంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

2లో

## అంబానీ, అదానీకి దోచిపెట్టిన
# సంపదను కక్కిస్తాం

### బీఆర్ఎస్ నిర్వాకం వల్లే సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలు : పొన్నం




హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి): ప్రజాధనాన్ని తిరిగి ప్రజలకే అప్పగిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్.. ప్రజలను అరిగోస పెట్టాయని ఆరోపించారు. నిత్యావసరాల ధరలు చుక్కలనంటినా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా కోహెడలో శుక్రవారం నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆ విషయాన్ని గల్లా ఎగరేసుకొని చెప్పాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవుడి పేరు చెప్పి ఓట్ల అడిగే మూర్ఖులను దరిదాపులకు కూడా రానివ్వొద్దని ఓటర్లను కోరారు. బీజేపీ గ్రాఫ్ పడిపోతుండడంతో ప్రజలను అయోమయానికి గురి చేసేలా మోదీ మాట్లాడుతున్నారని, ఆయన ప్రకటనలను దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో కొనసాగి బకాయిలు చెల్లించకుండా సిరిసిల్ల నేతన్నలను అప్పుల ఊబిలో నెట్టేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఇప్పుడు శవరాజకీయాలు చేస్తున్నారని పొన్నం ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పాత బకాయిల కింద ఇప్పటికే రూ.50కోట్లు ప్రభుత్వం విడుదల చేశామని, త్వరలోనే మరో రూ.50కోట్లు ఇస్తామని తెలిపారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేనేత వస్త్రాలను స్కూల్ పిల్లల యూనిఫాం కోసం కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.



### గతంలో మంత్రి పదవిని
### తృణప్రాయంగా
## వదులుకున్నా

హైదరాబాద్: ఎస్సీలకు మూడెకరాల భూమి ఇస్తామని కేసీఆర్ మోసగించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస హయాంలో ఉపాధిహామీ కూలీలకు కనీసం వంద రోజుల ఉపాధి కల్పించలేదన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడం ఆ పార్టీ నేతలు మానుకోవాలన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ హామీ నిలబెట్టుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే పదవి వదులుకునేందుకు హరీశ్‌రావు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. "గతంలో నేను మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్నా. మెదక్‌లో భారాస కనీసం డిపాజిట్ దక్కించుకోవాలి. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఫాంహౌస్‌లో నుంచి బయటకు రాలేదు. ఇప్పుడు కర్ర పట్టుకుని వస్తున్నారు. సచివాలయానికి రేవంత్‌రెడ్డి వచ్చిన దాంట్లో పది శాతం కూడా ఆయన రాలేదు. మూడు నెలల్లో రేవంత్ 60 సార్లు సచివాలయానికి వచ్చారు.

### 'వీవీప్యాట్ల'పై సుప్రీం తీర్పు..
## విపక్షాలకు గట్టి
# చెంపదెబ్బ
### ప్రధానమంత్రి నరేంద్రమోదీ



పట్నా: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాగతించారు. ఈసందర్భంగా విపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలకు వారు క్షమాపణలు చెప్పాలని అన్నారు. బిహార్‌లోని అరారియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. సుప్రీం తీర్పుపై స్పందించారు. "ఈ రోజు ప్రజాస్వామ్యానికి గొప్ప రోజు. మన ప్రజాస్వామ్య విలువలను, ఎన్నికల ప్రక్రియను యావత్ ప్రపంచం కొనియాడుతోంది. కానీ విపక్షాలు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాటిని కించపరుస్తున్నాయి. ఈవీఎంలపై అనుమానాలు రేకెత్తేలా ప్రతిపక్ష కూటమిలోని ప్రతీ నేత నిరంతరం అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అలాంటివారికి సుప్రీం తీర్పుతో గట్టి చెంపదెబ్బ తగిలింది. బ్యాలెట్ బాక్సులను దోచుకోవాలని కలలు కంటున్న వారి కుట్రలను భగ్నం చేసింది. ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం" అని మోదీ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో మొత్తం వీవీప్యాట్ స్లిప్‌లను లెక్కించాలని, లేదా పేపర్ బ్యాలెట్ ఓటింగ్‌ను తిరిగితీసుకురావాలని డిమాండ్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని ఈసందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నవేళఈ తీర్పుప్రాధాన్యం సంతరించుకుంది.

## జగన్ పాలనలో
# అన్నీ మోసాలే..



### ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు - అమరావతిని కాస్తా భ్రమరావతిని చేశావు
### చింతలపూడి పథకాన్ని ఎప్పుడో గాలికొదిలేశావు - ప్రతి ఏటా సంక్రాంతికి జాబ్ కేలెండర్ ఎక్కడ?
### ఐదేళ్లుగా కోడి పందేలతోనే సరిపోయింది - సీఎం అయ్యాక ఒక్కరోజూ ప్రజల ముందుకు రాలేదు
### సీఎం జగన్‌పై పీసీసీ చీఫ్ షర్మిల నిప్పులు

ఏలూరు/చింతలపూడి/ ఏప్రిల్ 26: 'జగన్ పాలనలో అన్నీ మోసాలే.. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు' అంటూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు, ఏలూరు జిల్లా చింతలపూడి, దెందులూరు నియోజకవర్గ పరిధిలోని గోపన్నపాలెం వద్ద జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె ప్రసంగించారు. 'మేనిఫెస్టో తనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నాడు. సీఎం అయిన తర్వాత ఒక్కసారి కూడా ప్రజల వద్దకు వచ్చిందే లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశాడు. కొత్తగా ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. మనకు మాత్రం చేతిలో చిప్ప మిగిల్చాడు' అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా సంక్రాంతికి జాబ్ కేలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్... ఐదేళ్లలో ప్రతి సంక్రాంతికి కోడి పందేలు వేయించడం మినహా ఒక్కసారి కూడా కేలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. 'అమరావతిని భ్రమరావతి చేశారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాడారు. మెగా డీఎస్సీ అంటు దగా డీఎస్సీ ప్రకటించారు. ఎన్నికల ముందు నిద్రలేచి 6వేల టీచరు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇదంతా జరిగేదా..? చచ్చేదా?' అంటూ షర్మిల దుయ్యబట్టారు.

తరువాయి 2వ పేజీలో...

## భయంతో మోదీ
# వణుకుతున్నారు!



### స్టేజీపైనే కన్నీళ్లు కూడా పెడతారేమో

- ప్రధానిపై రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు
- తాము అధికారంలోకి వస్తే..'అగ్నివీర్' రద్దు, జీఎస్టీలో మార్పులు చేస్తామని హామీ
- శ్రీమంతుల సొమ్మును రైతులకు పంచుతాం
- బీజేపీ చెంబు పార్టీ: రాహుల్

2లో

# ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు

మొదటి పేజీ తరువాయి...

**ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు..**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. "అధికారంలో ఎవరున్నా ఫర్వాలేదు.. ఈయన పోతే చాలు అన్నకాడికి బీఆర్ఎస్ వాళ్లు వచ్చిన్రు. కేసీఆర్, కేటీఆర్‌కు మనల్ని చూస్తేనే ఒంటిపైన పాములు, జెర్రులు పారినట్లు, పాయింట్ పచ్చిగైనట్లు ఉన్నది. అందుకని వారు ఎవరితోనైనా కలుస్తరు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లు ఇస్తే.. ఏడాదిలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తదని కేటీఆర్ అంటున్నడు. ఎట్లొస్తది? ఇక్కడ మేమేమైనా అల్లాటప్పగ ఉన్నమా?" అంటూ రేవంత్ మండిపడ్డారు. సోషల్ మీడియా వారియర్లు అప్రమత్తంగా ఉండి ఈ కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు. కేసీఆర్‌ను ఓడించడం సెమీ ఫైనల్ అయితే.. ఇప్పుడు మోదీని ఓడించడం ఫైనల్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెసను ఎలాగైనా ఓడించాలని చూస్తున్న మోదీ, అమిత్‌షా.. కిరాయి మనుషులను పెట్టుకుని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై, రిజర్వేషన్లపై బీజేపీ దాడులు చేస్తోందని, దీనికి మతాన్ని, ఏజెన్సీలనూ ఉపయోగించుకుంటోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, బోనాల పండుగ నిర్వహించడం కల్వకుంట్ల కవిత నేర్పిందనట్లుగా వ్యవహరిస్తే.. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి నిర్వహించడం బండి సంజయ్, అరవింద్ నేర్పినట్లు వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. భగవంతుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలని పునరుద్ఘాటించారు. "బీజేపీ భావజాలం ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన భావజాలం. రిజర్వేషన్లు రద్దు చేయాలన్నది ఆర్ఎస్ఎస్ విధానం. ఆర్ఎస్ఎస్ తరహాలోనే దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లను రద్దు చేయాలన్నది బీజేపీ విధానం" అని రేవంత్ అన్నారు. మోదీ.. బ్రిటిష్ విధానంతో దేశాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఇవాళ తెలంగాణ రాష్ట్రంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని వ్యాఖ్యానించారు.

**రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకున్న బీజేపీ..**

రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేయాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుందని, దానికి 2/3 మెజారిటీ ఉండాలని అన్నారు. అంటే దాదాపు 400 సీట్లు కావాలని, అందుకే బీజేపీ ఈసారి 400 సీట్లు అన్న నినాదాన్ని ఎత్తుకుందని పేర్కొన్నారు. రాజ్యాంగానికి సమూల మార్పులు తీసుకొచ్చి రిజర్వేషన్లను రద్దు చేయడానికి ఆ పార్టీ కంకణం కట్టుకుందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీల కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందన్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి.. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ అంబానీ, అదానీలకు పల్లీ బఠానీల కింద అమ్మేయాలన్న పెద్ద కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

## నేను రాజీనామాతో వచ్చా..

# రేవంత్ ఎక్కడ?

మొదటి పేజీ తరువాయి...

జర్నలిస్టుల సాక్షిగా.. మేధావుల చేతిలో తన రాజీనామా లేఖను పెడుతున్నానని, సీఎం కూడా తన రాజీనామాను మేధావుల చేతిలో పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను వారే స్పీకర్‌కు ఇవ్వొచ్చని అన్నారు. అమలు చేయకపోతే రేవంత్‌రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్, లేదా స్పీకర్‌కు ఇవ్వాలని సవాల్ విసిరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియమ్మ మాట అంటూ హామీలిచ్చిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక మోసం చేశారని దుయ్యబట్టారు. తాజాగా మరోసారి ఆగస్టు 15లోగా రుణమాఫీ అంటూ మాయ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బేషరతుగా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**అమరవీరుల స్థూపం వద్ద పసుపు నీరు చల్లి..**

హరీశ్‌రావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నిరసన తెలిపారు. హరీశ్ రాకతో అమరవీరుల స్థూపం మలినమైందని పేర్కొంటూ పసుపు నీరు చల్లి శుద్ధి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యమ సమయంలో వందలాది మంది విద్యార్థుల మరణాలకు కారణమైన హరీశ్ అమరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని దుయ్యబట్టారు. ఆగస్టు 15 లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చారని, దీనికి కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు. ఆ తర్వాత తానే బాధ్యత తీసుకుని హరీశ్ రాజీనామాను ఆమోదింపజేయిస్తానన్నారు.

## జగన్ పాలనలో

# అన్నీ మోసాలే..



మొదటి పేజీ తరువాయి...

**వైఎస్సార్ వారసుడైతే ఇలానే చేస్తాడా?**

'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఇక్కడకు వచ్చారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చాడు. చింతలపూడి పథకం వైఎస్సార్ కల, ఆయన తనయుడిగా జగన్ ఏమీ చేయలేకపోయారు. ఈ ఐదేళ్లలో తట్టెడు మట్టి తీయలేదు. పోలవరం పూర్తి చేస్తానని జగన్ హామీ ఇచ్చాడు. చివరికి మనం కట్టేది కాదని చేతులేత్తేశాడు. వైఎస్సార్ వారసుడైతే ఇలానే చేస్తాడా?' అని నిలదీశారు. 'మద్యనిషేధం అన్న పెద్దమనిషి నాసిరకం మద్యం అమ్మకాలు జోరుగా సాగిస్తూ పేదల ప్రాణాలు హరిస్తున్నాడు. ఇందుకేనా వీరికి అధికారం ఇచ్చింది?' అంటూ మండిపడ్డారు. గతఎన్నికల ముందు తిరువూరు వచ్చిన జగన్.. సాగర్ కాల్వ నుంచి నియోజకవర్గంలోని 300 చెరువులకు నీరు మళ్లించి ప్రతి చెరువును రిజర్వాయరు చేస్తానని, ఎ.కొండూరు మండలంలో ఫ్లోరైడ్ బాధితులు అధికంగా ఉన్నారని, కిడ్నీ బాధితులకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు రిజర్వాయర్ నిర్మిస్తానని ఇచ్చిన హామీని నిలుపుకున్నాడా అని ప్రశ్నించారు. 'రాష్ట్రంలో వ్యవసాయాన్ని దండుగలా మార్చేశారు. పామాయిల్ పంటకు గిట్టుబాటు ధర అన్నాడు. కాకుంటే నష్టపరిహారం ఇస్తానన్నాడు. 2019లో పంట తక్కువ ధరకే అమ్మితే పరిహారమిస్తానని రైతులను మోసం చేశాడు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏమైంది? రూ.4వేల కోట్లతో పంట నష్టపరిహారం నిధి ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్క ఏడాదైనా రైతులకు రూపాయి కేటాయించారా?' అని విరుచుకుపడ్డారు. 'ఈ సీఎం ఐదేళ్లు మొద్దునిద్ర పోయాడా, గాడిదలు కాశాడా? ఎన్నికలు వచ్చేసరికి సిద్ధం అంటూ ప్రజల చెవుల్లో క్యాబేజీలు పెట్టేందుకొస్తున్నాడు' అని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

# యజమాని ఇంటికి కన్నం వేసిన పనిమనిషి...

**-పనిచేస్తున్న యజమాని ఇంటిలోనే ప్రియుడు,అక్కతో కలిసి చోరికి పాల్పడిన ముగ్గురు నిందితులు...**

**- సుమారు 38 లక్షల విలువ గల బంగారు ఆభరణాలతో పాటు.. ఒక కారు స్వాధీనం....**

**హనుమకొండ ఏప్రిల్ 26 ప్రజా కలం ప్రతినిధి**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అరెస్ట్ కు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఒకరైన కత్రి కళ్యాణి ఏతునిగర్ కళ,హనుమకొండ లోని సంతోష్ నగర్ లో నివాసం వుంటున్న డాక్టర్ కీసర ఇంద్రారెడ్డిలో ఇంటి గత కొద్ది కాలంగా పనిమనిషిగా పనిచేస్తున్నది. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంటిలో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను ఉన్నట్లుగా గుర్తించిన నిందితురాలు తన యజమాని ఇంటిలో బంగారాన్ని చోరీ చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించడంతో జల్సా జీవితాన్ని గాడపాలానే ఆశ కలిగింది.దీనితో నిందితురాలు గత ఫిబ్రవరి నెల లో మిగితా నిందితురాలైన తన ప్రియుడు మూడు చంటి,అక్క సునీతతో కలిసి తన యజమాని ఇంటిలోని సుమారు 650 గ్రాముల బంగారు ఆభరణాలను నాలుగు దాఫాలుగా చోరి చేసింది. చోరీ చేసిన బంగారాన్ని అమ్మి నిందితులు ఒక కారును కొనుగోలు చేశారు. తన ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీ అయినట్లుగా ఇంటి యజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితులను గుర్తించిన పోలీసులు.. ఈ రోజు ఉదయం సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఫారెస్ట్ కార్యాలయము ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వస్తున్న కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు డాక్టర్ ఇంటిలో పాల్పడిన చోరిని అంగీకరించారు.

**పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో :**




1) కత్రి కళ్యాణి ఏ తునిగర్ కళ,వయస్సు: 28,వృత్తి:కూలి (పని మనిషి ) %చీ/శీ% బిల్యా నాయక్ తండా,హుజూర్ నగర్ సూర్యాపేట,ప్రస్తుతం నివాసం,రంగశాయిపేట్, వరంగల్ జిల్లా, 2) మూడు చంటి, వయస్సు: 22, ఆటో డ్రైవర్ R/o మూడు తండ, గొల్లపల్లి, ఛంద్రుగొండ, నెక్కొండ. ప్రస్తుతం నివాసం దీనదయాళ్ నగర్, హన్మకొండ జిల్లా. 3) మౌర్య సునీత, వయస్సు 34 ,వృత్తి కూలి (పని మనిషి),నివాసం ఆవుసల తండా,జామతండ,నైనాల, నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి,సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్.ఐ లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## భయంతో మోదీ

# వణుకుతున్నారు!



**స్టేజీపైనే కన్నీళ్లు కూడా పెడతారేమో**

**- ప్రధానిపై రాహుల్‌గాంధీ సంచలన వ్యాఖ్యలు**

**- తాము అధికారంలోకి వస్తే..'అగ్నివీర్' రద్దు, జీఎస్టీలో మార్పులు చేస్తామని హామీ**

**- శ్రీమంతుల సొమ్మును రైతులకు పంచుతాం**

**- బీజేపీ చెంబు పార్టీ: రాహుల్**

బెంగళూరు/బళ్లారి : ఇటీవల మోదీ ప్రసంగాలను గమనిస్తే ఆయన భయంతో వణుకుతున్నట్లుందని, రాబోయే రోజుల్లో ఆయన స్టేజీపైనే కన్నీళ్లు కూడా పెడతారేమోనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కర్ణాటక రాష్ట్రంలోని విజయపురలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం దేశంలో పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయని చెప్పారు. మోదీ తన మాటలతో వాటినుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. 'కొన్నిసార్లు చైనా, పాకిస్థాన్ అంటారు. కొన్నిసార్లు పళ్లేలు కొట్టి శబ్దం చేయమంటారు. ఇంకోసారి మీ మొబైల్ ఫోన్లలో టార్చ్‌లైట్ ఆన్ చేయమని అడుగుతారు' అని రాహుల్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాత్రమే నిరుద్యోగాన్ని రూపుమాపగలదని, ధరల పెరుగుదలను అరికట్టగలదని, ప్రజలకు తమ వంతు వాటా ఇవ్వగలదని ఆయన స్పష్టం చేశారు. మోదీ హయాంలో నిరుద్యోగం కొవిడ్ వ్యాపించినట్లు పెరిగిపోయిందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని యవతకు రాహుల్ హామీ ఇచ్చారు. దేశ చరిత్రలో మొదటిసారిగా ఒక పార్టీ, ఒక వ్యక్తి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

**శ్రీమంతుల సొమ్మును రైతులకు పంచుతాం**

ప్రధాని మోదీ శ్రీమంతులకు ఇచ్చిన సొమ్మును రైతులకు పంచడమే తమ పథకమని రాహుల్ అన్నారు. గడిచిన పదేళ్లలో బిలియనీర్లకు మాత్రమే మోదీ మద్దతు ఇచ్చి పోషించారని విమర్శించారు. అదానీకి పెద్ద ప్రాజెక్టులు కట్టబెట్టారని, పేదలకు ఏమిచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలతో పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని చెప్పారు.

**బీజేపీ చెంబు పార్టీ: రాహుల్**

బీజేపీ అంటే భారతీయ చెంబు పార్టీ అని, కరువు సాయంగా కర్ణాటకకు రూ.18వేల కోట్లు రావాల్సి ఉండగా, ఆ రాష్ట్రానికి ఖాళీ చెంబు మాత్రమే దక్కిందని రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బళ్లారి మున్సిపల్ కాలేజీ మైదానంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. 'దేశ సంపదను తమకు అనుకూలమైన 22మంది సంపన్నులకు బీజేపీ పంచింది. పూర్వం రాజులు వారి సామ్రాజ్యాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలించారు. అలాంటి వారినుంచి దేశాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెస్ పోరాడు తోంది" అని ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే దేశంలో పేదల జాబితాను తయారు చేసి, ప్రతి ఒక్కరి ఖాతాలో ఏడాదికి రూ.లక్ష వేస్తామని, రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు.

# హైదరాబాదులో ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సమావేశం

**- ఆర్ఎంపి, పిఎంపి ల సమస్యలు పరిష్కరించండి**

**- షేక్ మస్తాన్ పాషా గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యదర్శి**

**మధిర ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి)**




హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఏకే బ్యాంకుట్ హాల్లో వివిధ జిల్లాలకు చెందిన వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల రాష్ట్ర ముఖ్య నాయకుల అత్యవసర సమావేశము జరిగినది ఇందులో వక్తలు ముఖ్యంగా ఆర్ఎంపీపీ ఎంపీ వ్యవస్థపై జరుగుతున్న అధికారుల దాడులను ముక్తకంఠంతో నినదించారు ఈ దాడులు ఇంతటితో ఆపకపోతే మేము అందరం రాష్ట్రవ్యాప్త సదస్సుకు చలో హైదరాబాద్ సెక్రటేరియట్ కు పిలుపునివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని గూడేలు పల్లెల్లో పేద బడుగు బలహీన వర్గాల వారికి ఈ ఆర్యంపీ వ్యవస్తతోఎంతటి సౌకర్యం పొందుతున్నారో రాష్ట్రవ్యాప్త ప్రజలకు తెలుసు ఈ దాడులను ఇంతటితో ఆపించి మాకు తగిననాయం చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలా వివరించా లో కూడా వచ్చే అన్ని రకాల ఎన్నిక ల్లో మా ప్రభావం ఏమిటో కూడా ఈ ప్రభుత్వానికి త్వరలోనే తెలియ చెబుతామని వక్తలు అన్నారు అన్ని రకాల ఎన్నికల్లో ఆర్ఎంపి పి.ఎం.పి వ్యవస్థ అంటే ఏమిటో కూడా ఈ రాష్ట్ర పేద ప్రజల నోటితోనే జవాబు చెప్పించగలమనిఈ ప్రభుత్వానికి తెలియపరచడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ వ్యవస్త ఈ తరానిదికాదని గ్రహించి మా గురించి మంచి ఆలోచన చేసి 428 జివో ద్వారా అనేకమందికి ఉభయ రాష్ట్రాల్లోని 40,000 మందిని9 నెలల శిక్షణ కాలం కూడా పూర్తిచేసి ఉన్నారు , ఈ ప్రభుత్వం అయినా మాఈ మనవిని స్వీకరించిమాకు ప్రభుత్వ గుర్తింపుఇచ్చి ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్స్ జారీ చేయవలసిందిగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సవినయముగా కోరుకుంటున్నాము

# కులమతాల మధ్య బిజెపి చిచ్చు

**- పదేళ్లుగా తెలంగాణ ప్రజలను పీడించిన టిఆర్ఎస్**

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్**




ఏప్రిల్ 26, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్/పర్వతగిరి) దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బిజెపి పార్టీదేనని వారు ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు. తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు. టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటే అన్నారు. పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినటువంటి కడియం కావ్య ను గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కడియం కావ్య ను గెలిపించి సోనియా గాంధీ కి, రేవంత్ రెడ్డి కి, కె ఆర్ నాగరాజు కి బహుమతిగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆవుల పవన్, నరేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, దేవ, పిట్టల లోకేష్, గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాము, గణేష్, పృధ్వి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## కేరళ స్కూల్ విద్యార్థులకు కాన్వకేషన్ అందజేత




రుద్రంగి, ఏప్రిల్ 26, (ప్రజాకలం ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 2023 -24 సంవత్సరం విద్యనభ్యాసించి పై తరగతులకు ప్రమోషన్ పొందిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ బాబు నంబియర్ పాఠశాల ప్రిన్సిపాల్ లతిక నంబియర్ లు శుక్రవారం కాన్వకేషన్ మెడల్స్ అలాగే ప్రగతి పత్రములను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలాన్ని కనుగుణంగా తమ పాఠశాలలో టెక్నికల్ వసతులను కల్పించి లీడ్ ప్రోగ్రామ్ ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించబడుతుందని, ఇది కేవలం జిల్లాలోనే మొదటిసారిగా తమ పాఠశాలలో ప్రవేశపెట్టామని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ఘనంగా ఆశాంకుర కల్చరల్ డే వేడుకలు




రాయికల్,ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆశాంకుర -2024 కల్చరల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో బహుకరించారు.అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి,మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పప్పెట్ డాన్స్, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే నృత్యం, కాంచన నృత్యం, తండ్రి కూతుర్ల ప్రేమను తెలిపే పాటలు,జానపద నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పాఠశాల పై ఉన్న నమ్మకమే ఆశాంకుర అని, విద్యార్థులలో దాగి ఉన్న నృత్య కళలను వెలికి తీయడం కోసమే ఆశాంకుర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా,మెమొంటోతో యాజమాన్యం సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం



మెట్ పల్లి, ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నీ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని. కాంగ్రెస్ పార్టీ తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. జీవన్ రెడ్డికి మద్దతుగా పట్టణంలోని పద్మ నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగ గంగాధర్, చందు, లక్ష్మి, అజ్మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రాష్ట్ర 5 ర్యాంకర్ ను సన్మానించిన జిల్లా వంజరి సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మల శంకర్



మెట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి) :గత మూడు రోజుల క్రితం విడుదలైన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించి రేవింద్ర గ్రిల్స్ కాలేజ్ టాపర్ గా నిలిచిన షేక్ సాజిద్ కూతురు రుష్ట అఫీఫా ను జిల్లా వంజరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సభ్యులు ఈ సందర్భంగా జిల్లా వంజరి సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిల శంకర్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి కష్టం తో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మల శంకర్ లక్ష్మీపతి రాజేశ్వర్ మరియు లారీ అసోసియేషన్ సభ్యులు మోహన్ సంజయ్ వాజిద్ మోఖీద్ అహ్మెద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ సుధా చంద్రన్ ను సన్మానించిన పాఠశాల యాజమాన్యం

రాయికల్,ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి) అంగవైకల్యం దేనికి అడ్డు రాదని,




ఆత్మవిశ్వాసంతో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బొమ్మ కంటి అంజన శ్రీని ప్రగతి పాఠశాల యాజమాన్యం శాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించారు.ఆశాంకుర కల్చరల్ డే వేడుకల్లో పాల్గొని, భరతనాట్యం ప్రదర్శించిన అంజన శ్రీని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ,ఒకే సంవత్సరంలో 50 ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు,గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో వరల్డ్ గిన్నిస్ బుక్ లో పేరు నమోదు చేసుకోవడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంజన శ్రీ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్

### - ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్

### - నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరిష్మారెడ్డి

రాయికల్,ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి) : గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించడానికి నాటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరిష్మారెడ్డి అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా శేరిష్మా రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకే సిలిండర్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు.,ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం 300 రూపాయలకు పెంచండం జరిగిందని, ఉపాధి హామీ సిబ్బంది ఇచ్చిన కొత్తల ప్రకారం పనిచేసి కనీస వేతనం రూ.300 పొందాలన్నారు. పెన్షన్ రాని మహిళలకు నెలకు 2500 అందించనుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు కనీస దినసరి వేతనం 400 రూపాయలకు పెంచడం జరుగుతుందన్నారు.బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ నిజామాబాద్ లో ఉండడం వల్ల బీడీ కార్మికులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసు,ఈఎస్ఐ హాస్పిటల్ ను జగిత్యాల కు తీసుకురావడం



జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి, కూడా రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని, కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించారని ఆవెం విమర్శించారు.కేసీఆర్ తమ కుటుంబానికి ఆస్తులు సంపాదించి పెట్టారని, కానీ పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజా నాయకుడికి పట్టం కట్టాలని కోరారు.బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జీవన్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి హరిత రెడ్డి,డాక్టర్ గురువారెడ్డి,డాక్టర్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్రావు,గుర్రం మహేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి గోపి మాధవి,గోపి రాజరెడ్డి,దిండిగాల రామస్వామి గౌడ్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి, ప్రసాద్, దుంపల స్వామిరెడ్డి,సోమ వెంకటేష్, బొలిశెట్టి గంగారాం,మల్లిక్ అహ్మద్,దుంపల నర్సారెడ్డి,ముక్కెర నరేష్,మాద నారాయణ, నీలి ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

### - పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రెడ్డి కమలాకర్ రావు



మెట్ పల్లి, (కోరుట్ల) ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి) :విధి నిర్వహణలో మనం చేసిన మంచి పను లే గుర్తింపునిస్తాయని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. శుక్రవారం నాడు కోరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర లో పని చేస్తున్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దండే గంగాధర్ పదవి విరమణ అభినందన సభలో జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి ,బోయిని పేల్లి ఆనందరావు తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దండ గంగాధర్ ని ఘనంగా సన్మానించారు. గంగాధర్ సేవలను కొనియాడారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 398 వేతనంతో నియామకమైన ఉపాధ్యాయుల సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరు మోహన్ రెడ్డి, వెంకటేశ్వర గౌడ్, కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు అబ్దుల్ వాజిద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవియన్ రాజు, రవికుమార్, మహేష్ , దుబ్బయ్య ,రాష్ట్ర కార్యదర్శులు సురేందర్, గోవర్ధన్, ప్రసాద్, వీరబత్తిని రాజగోపాల్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి ,రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ ,భూపాల్, రావు మండల బాధ్యులు వేణుగోపాలరావు, శ్రీనివాస్, రత్నాకర్ రావు, రాజేందర్ రెడ్డి, శంకరయ్య ,గోవర్ధన్ ,ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

### - అడిషినల్ కలెక్టర్ కు జేఏసీ వినతి పత్రం

పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) : ఆటో డ్రైవర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,ఆటోలకు గిరాకీలు లేక ఫైనాన్స్‌లు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షలు చెల్లించాలని 8 వేల ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో యూనియన్స్ రాష్ట్ర జేఏసీ కమిటి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా అడిషినల్ కలెక్టర్ అరుణశ్రీ కి ఆటో యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు.అనంతరం నాయకులు మంద రవికుమార్,దార మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడంతో ఆటోలకు గిరాకీలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు చెల్లించాలని,ఆటో కార్పొరేషన్



ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లు మృతి చెందితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని,ఫైనాన్స్‌ల వారి వేదింపులను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మాతంగి శివరాజ్,కాంపెల్లి శ్రీనివాస్,కాజీపేట రాజయ్య,మట్ట నరసయ్య,అంబాల శంకర్,అల్లంకి శంకర్, సదానందం,శ్రీనివాస్,ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

### - వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం





కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 26:(ప్రజా కలం ప్రతినిధి)శ్రీ అభయాంజనేయ స్వామి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శివపంచాయతన శ్రీ అభయాంజనేయ స్వామి నవగ్రహదేవతాప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపంచాయతన శ్రీ అభయాంజనేయ స్వామి వార్ల దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో,పాడి పంటలతో విరాజల్లలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,హనుమాన్ దీక్ష స్వాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విండో చైర్మన్ తిరుపతి ని సన్మానించిన టిపిసిసి డెలిగేట్..

### టీపీసీసీ డెలికేట్ ను సత్కరించిన విండో చైర్మన్





మెట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి) : : కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ గా నియమితులైన కోమిరెడ్డి తిరుపతి ని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోట దుర్గ రాజ్, గడ్డం శ్రీనివాస్, వేముల రవీందర్ రెడ్డి, కోప్పేల రాములు,సురకంటి సంజీవ్ రెడ్డి, మెట్ పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ ,కోరుట్ల అసెంబ్లీ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కాస సంజీవ్, జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ఉపాధ్యక్షులు పోల్కం శివ,ముద్దం ప్రశాంత్,యండి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి సేవలు అభినందనీయం

### - పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్




పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జిగా అర్జున్ సేవలు అభినందనీయమని పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ అన్నారు.పెద్దపల్లిలో సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన జడ్జి అర్జున్ ను పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాని నంది మేడారం కోర్టు జడ్జి వెంటక సచిన్ రెడ్డి హాజరు కాగా జడ్జి అర్జున్ ను బార్ అసోసియేషన్ సభ్యులు పూలవూలలు,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పదవీకాలంలో న్యాయమూర్తిగా అర్జున్ గొప్పగా పనిచేశారని,రాజ్యాంగ పరిరక్షణలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.పలువురు న్యాయవాదులు జడ్జిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రదాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాసు,కోశాదికారి సురేందర్ గౌడ్,లైబ్రరీ సెక్రటరీ బొంకూరి సంతోష్ బాబ్జీ,క్రీడా సాంస్కృతిక శాఖ కార్యదర్శి బర్ల రమేష్,మహిళా సమన్వయకర్త ఎస్ వి.రమాదేవి జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పుట్ట రవి,ఆసరి రమేష్,వడ్డకొండ రమేష్,సీనియర్ న్యాయవాదులు సి.సత్యనారాయణ రెడ్డి,మేకల మల్లేషం,రామ్ కిషన్ రావు, జి.మల్లారెడ్డి,డి.వి.రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బహుజను హక్కులపై పోరాటం

### - స్వతంత్ర్య అభ్యర్థిగా గడ్డం మారుతి

పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంటు బరిలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆదరించి గెలిపించాలని స్వతం త్ర అభ్యర్థి గడ్డం మారుతి కోరారు. ఈ మేరకు శుక్రవారం విలేకరులతో గడ్డం మారుతి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఉపకులాల వెనుకబాటుతనంపై ప్రభుత్వాలతో పోరాటాలు జరిపినట్లు తెలిపారు.తనను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పేదప్రజల పక్షాన



నిలబడుతానని హామీ ఇచ్చారు.పార్లమెంటు పరిధిలో ఎస్సీ,బీసీల ఓట్లు అధికంగా ఉన్నాయని,ఓటర్లు తమ పిల్ల భవిశ్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.బడుగుల ఓట్లతో గెలిచి ఏడు నియోజకవర్గాల దళితులకు దళిత బంధు,విద్య వైద్యం,నిరుద్యోగ సమస్యలు,పార్లమెంటులోని ఏడు నియోజకవర్గా అభివృద్ధి గురించి ప్రశ్నిస్తానని మారుతి ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మారుతి కోరారు.

## గడ్డం వంశీ కృష్ణ గెలుపుకు కృషి చేయాలి

### - ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్

పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపుకు కృషి చేయాలని ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ ఎన్ఎస్యూఐ శ్రేనులకు పిలుపునిచ్చారు.ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ అధ్యక్షతన పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం జిల్లా,నియోజకవర్గ,మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాని ముఖ్య అతిదులుగా ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం ఎన్ఎస్యూఐ నాయకులు,కార్యకర్తలు పని చేయాలని కోరారు.ఎల్లప్పుడూ ఎన్ఎస్యూఐ విద్యార్థుల పక్షాన పోరాడు తుందన్నారు.రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే యువతకు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఒక వేధిక అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్,పెనుకొండ ప్రణయ్,ఈగ ప్రశాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శులు యమ అనిల్ కుమార్,సాయికుమార్,జిల్లా సెక్రటరీ మదాసి శ్రవణ్ రాజ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా చొప్పరి తిరుపతి 3500 మజ్జిగ పాకెట్లు వితరణ



ఎండపల్లి : ఏప్రిల్ 26 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ముదిరాజు కులదైవమైన పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా ఈరోజు చొప్పరి తిరుపతి ముదిరాజు గారు 3500 మజ్జిగ ప్యాకెట్లను పెద్దమ్మతల్లి ఆలయానికి వచ్చిన వారికి చల్ల పాకెట్లను అందరికీ పంచనారు తాను ఉదారతను చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప - తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బిసగొని సత్యం గౌడ్ వనం లక్ష్మణ్ వనం నాగరాజు చొప్పరి రాజయ్య ఇండ్ల తిరుపతి వనం తిరుపతి ముదిరాజ్ సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పూరి గుడిసె దగ్ధం

**- 20వేల నగదు తో పాటు నిత్యావసర వస్తువులు దగ్ధం**



పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైంది.కమాన్ పూర్ గ్రామపంచాయతీ లోని బాపూజీ నగర్ పరిధిలో కామెర లక్ష్మయ్య కు చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు తెలుస్తోంది.నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడంతో లక్ష్మయ్య అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి.అందులో ఉన్న 20వేల నగదుతో పాటు నిత్యవసర వస్తువులు,బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి.కాగా సంఘటన స్థలానికి తహసిల్దార్ ఆరిపోద్దీన్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి అగ్నిమాపక స్టేషన్ అధికారి దేవానంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పారు.మండల గిరిదాబాద్ సంధాని పంచనామా చేసి తహసిల్దార్ కు నివేధిక సమర్పించారు.నిరుపేద అయిన కామెర లక్ష్మయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుచున్నారు.

## ఎండపల్లి పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్



ఎండపల్లి : ఏప్రిల్ 26 ( ప్రజా కలం ప్రతి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి పట్నాల సందర్భంగా ఈరోజు పట్నాలలో పాల్గొన్న చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ని మెడలో ఈరగోల వేసి పసుపు కుంకుమ బొట్టు తో పంబాలవారు భారతి ఇచ్చారు పెద్దమ్మ తల్లి పట్నాలలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్థానిక ఎంపీటీసీ మహ్మద్ బషీర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలు తిరస్కరణ

**- పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) 2024 లోక్ సభ ఎన్నికలలో 02-పెద్దపల్లి ఎస్సీ పార్లమెంటు స్థానంలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు.నాల్గవ విడతలో పోలింగ్ జరుగనున్న పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు.ఏప్రిల్ 26న శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వివరాలు పూర్తిగా సమర్పించిన 49 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.



### కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే

# ఉద్యోగాల భర్తీ

## ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400లు పెంపు

**ఆగస్టులో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

సుల్తానాబాద్,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ,ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400లకు పెంపు చేస్తామని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు.ముందుగా మండలంలోని ఐతరాజ్ పల్లి శ్రీ రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఐతరాజ్ పల్లి,భూపతిపూర్,ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్,నారాయణ పల్లి-కట్టకిందపల్లి గ్రామాలల్లో ప్రజలను,ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని అ రోజు ప్రచారంలో చెప్పడం జరిగిందని, చెప్పిన విధంగా అమలు చేస్తున్నామన్నారు.ఆగస్టు మాసంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగు తుందన్నారు.కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందన్న ఎమ్మెల్యే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 పెంపు,ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1లక్ష రూపాయలు,ఆరోగ్య భీమా 25 లక్షలు,యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేసారో చెప్పాలని ప్రశ్నించారు.భారాస ప్రభుత్వంలో వడ్లు కటింగ్ చేసి రైతులను మోసం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వనికే దక్కిందని విమర్శించారు.పెద్దపల్లి పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజారిటీ ప్రజలు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో



మినుపాల ప్రకాష్ రావు,చిలుక సతీష్,సాయిరి మహేందర్,దన్నాయక దామోదర రావు,పన్నాల రాములు, వెంకటేశ్వర్, సామ రాజేశ్వర్ రెడ్డి, అర్షనపల్లి వెంకటేశ్వరరావు,కోరుకంటి వెంకటేశ్వర్ రావు,సుధాకర్ రెడ్డి,తిరుపతి గౌడ్, కొరుకంటి సంపత్ రావు, పోచంపల్లి రాజు,దాసరి సతీష్, భక్కయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి, శ్రీరాంపూర్,ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని,రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల,చెత్త,తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని,ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని,రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,తహసీల్దార్ జాహేద్ పాషా,ఆర్ఐ ఉదయ్ శ్రీ, సీఈఓ కోలేటి శ్రీనివాస్,సంబంధిత శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ ప్రభుత్వం

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**- కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన సీపీఐ**

పెద్దపల్లి,ఏప్రిల్ 26:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని,రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం ఓటు ద్వారా చెప్పి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రుచి గ్రాండ్ హొటల్ లో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెద్దపల్లి నియోజకవర్గ పార్లమెంటరీ సమావేశానికి ముఖ్యఅతిదిగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ బీజేపీ హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో మతతత్వ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.అనంతరం చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్,సీపీఐ జిల్లా కరీంనగర్ కార్యదర్శి వెంకట స్వామి లతో కాంగ్రెస్ పార్టీ కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని,కాకా వారసుడిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకే తమ మద్దతు అని తెలిపారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లు మాట్లాడుతూ కాకా హయాంలో పెద్దపల్లికి నల్ల బంగారం అయినా సింగరేణి సంస్థకు 400 కోట్లు




కేటాయించి సింగరేణి బొగ్గు గనులను,కార్మికులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,దళితుల అభ్యున్నతికి,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకునేది కాకా కుటుంబం మాత్రమేనని,ఎవరి అన్ని ఆరోపాలు చేసిన తాము ప్రజల కోసమే పాటు పడతామని,కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశ అభ్యున్నతి జరిగిందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించిన విధంగానే బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి వెలివేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కరమైన శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలో మాట్లాడుతూ దేశంలో ఓవైపు ధరలు,మరోవైపు నిరుద్యోగం తాండవం చేస్తుందని, నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పరాయి దేశంలో ఆపద్భాందవుడు జంగం బాలకిషన్

మెట్ పల్లి ఏప్రిల్ 26( ప్రజాకలం ప్రతినిధి): కన్నవారిని ఉన్న ఊరిని కట్టుకున్నవారిని వదిలి ఆర్థికంగా స్థిరపడుదామనుకుని పరాయి దేశం దుబాయి వచ్చిన గంగాధర్ కు కష్టాలే స్వాగతం పలికాయి. వివరాల్లోకి వస్తే జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన పొన్నం గంగాధర్ విజిట్ వీసాపై షార్జా వచ్చాడు. ఎక్కడైనా పని చూసుకోవాలని ప్రయత్నిస్తూ మూడుసార్లు వీసా పొడగింపు చేయించుకున్నాడు. ఆదే ప్రయత్నంలో సహాయం చేయమని తెలిసిన వారిని ప్రాధేయపడ్డాడు కానీ ఎలాంటి సహాయం పొందలేకపోయాడు. వీసా గడువు ముగియడంతో అటు ఇంటికి వెళ్ళలేక ఇక్కడ ఉండలేక ఇబ్బంది పడుతున్న సమయంలో నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి రమేష్, గూండ్ల హరీష్ సహాయంతో సామాజిక వేత్త జంగం బాలకిషన్ ను సంప్రదించగా ఇంటికి పంపే బాధ్యత తనదని బరోస ఇచ్చాడు. అన్ని తానై తానే అనై ఇంటికి పంపేందుకు అవసరమైన అధికారిక పత్రాలను సమకూర్చి ఎలాంటి ఫైన్ లేకుండా దాతల సహాయంతో విమాన టికెట్ సమకూర్చి ఇంటికి పంపడం జరిగింది. బాధితునితో సహా వారి కుటుంబ సభ్యులు సామాజిక వేత్త జంగం బాలకిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు అభినందించారు.




## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




మధిర ఏప్రిల్ 26 ( ప్రజాకలం ప్రతినిధి ) పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్ బావమరిది కృష్ణా విజయ్ దుర్గల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి గంపలగూడెం మండలం పెనుగోలనులో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ తదనంతరం వంగవీడు గ్రామానికి చెందిన గుడిదే రామకృష్ణ స్వరూప రాణి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య ఐలూరి సత్యనారాయణరెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి త్యాగం సుధాకర్ రెడ్డి పుట్టా పుల్లారావు పగిడిపల్లి డేవిడ్ కోట అంజయ్య అద్దంకి పూర్ణయ్య మైలవరపు చక్రి తది తరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి

నెక్కొండ ఏప్రిల్ 26 (ప్రజా కలం): నెక్కొండ మండలం రెడ్లవాడ ఎంపీటీసీ మాలోత్ రవి కుమార్తె కల్పన సిద్దు ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య ఓ బి సి సెల్ మండలాధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు రావుల మైపాల్ రెడ్డి రెడ్లవాడ కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల రాజు, దూదిమెట్ల రాజు, భద్రయ్య, యాదగిరి, వేణు, రమేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సెలూన్ షాప్ ప్రారంభోత్సవం



ఏప్రిల్ 26, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి) పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లో లలిత సెలున్ షాప్ ను స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చింతపట్ల సోమేశ్వర రావు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాప్ నిర్వహకులు శ్రీరాముల హరిష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, యువనాయకులు రంజిత్, మాడుగుల అఖిల్, నాయి బ్రామణ సంఘ నాయకులు గోల్లపెల్లి నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక కేంద్రం లక్నవరం సరస్సును

## వీక్షించిన మంత్రి సీతక్క



ఏప్రిల్ 26,ములుగు జిల్లా ప్రజాకలం ప్రతినిది గోవిందరావుపేట మండల లక్నవరం కొండల నడుమున అందమైన ప్రకృతి ఒడిలో పుట్టిన లక్నవరం సరస్సును తెలంగాణ రాష్ట్ర పంచయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క వీక్షించి, సరదాగా బోటింగ్ చేసి లక్నవరం అందాలను వీక్షించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని ఇంకా లక్నవరం అందాలను ద్విగుణీకృతం చేసి, అత్యంత రమణీయ సరస్సు అందాలను పర్యాటకులకు ఇంకా అందంగా చూయించే విధంగా లక్నవరం సరస్సును తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రాములోరి కి మొక్కి..గంగమ్మ ను పూజించి..

### - మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగలేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



పాలేరు ఏప్రిల్ 26(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని శనివారం మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు. అనంతరం కూసుమంచి లోక్యాతండా లో జరుపుల కృష్ణ కుమార్తె వివాహాని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరీ గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపి కార్యాలయంలో రౌడీషీటర్ల బైండోవర్

నెక్కొండ ఏప్రిల్ 26 (ప్రజాకలం): పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నెక్కొండ మండలంలోని రౌడీషీటర్లందరినీ ఏసీపి కార్యాలయం నర్సంపేట వి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి రౌడీషీటర్లకు భూతగాధలు, ఇల్లీగల్ ఆక్టివిటీస్ కేసులలో ఎలాంటి నేరంలోనైనా పాల్గొంటే పిడియాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా రౌడీషీటర్ల పై నిఘ ఉంటుందని ఏదైనా ఇతర నేరాల్లో పాల్గొంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ చంద్రమోహన్ ఎస్సై మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## పలు గ్రామాలలో గుడంబస్తావురాలపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ అధికారులు

### - రహస్య ప్రదేశాలలో గుడుంబా స్థావరాలు..

### - అక్రమంగా గుడుంబా నిర్వహిస్తే చట్టపురమైన చర్యలు తీసుకుంటాం



ఏప్రిల్ 26, నర్సంపేట ప్రజాకలం ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో శుక్రవారం నర్సంపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలం నాజీ తండా, బొటిమీది తండా మరియు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండలం లోని లక్మన్ తండా గ్రామాల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి గుడం బస్తావురాలపై దాడులు నిర్వహించారు ఈ దాడులలో 14 కేసులు నమోదు చేసి, 9 మందిని అరెస్టు చేయడం జరిగింది, 175 లీటర్ల నాటు సారా మరియు 30 %ఎస్త్రం% చెక్కెర స్వాధీనం చేసుకొని, 5900 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, గూడూరు సీఐ భిక్షపతి, నర్సంపేట సీఐ నరేష్ రెడ్డి, ఎస్సై లు శార్వాణి, రాజేశ్వరి, శిరీష మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నుండి ఇప్పటి వరకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 102 కేసులు నమోదు చేసి 70 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది, 711 లీటర్ల నాటు సారా, 1450 కిలోల బెల్లం, 205 కిలోల పటిక మరియు 9 వాహనాలను స్వాధీనం చేసుకొని, 33550 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 20 మంది వ్యకులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా 59 మంది పాత నేరస్తులను, అనుమానితులను తహసీల్దార్ ల ఎదుట బైండోవర్ చేయడం జరిగింది మరియు బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఒక వ్యక్తికి 50,000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

## లోక్ సభ ఎన్నికలల్లో ఓటర్లు ఓటు వేసేందుకు ఉపయోగపడే ఓటరు స్లిప్పులు గడువులోగా పూర్తి చేయాలి..

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ ఏప్రిల్ 26 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రాంనగర్ లోని పోలింగ్ కేంద్రాలైన 225,237,లష్కర్ బజార్ లోని పోలింగ్ కేంద్రం18 పరిధిలో జరుగుతున్న ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లతో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సంబంధిత ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పులను బి ఎల్ వోలు అందజేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లు, సంబంధిత కుటుంబ సభ్యులకు అందించాలన్నారు. ఏక మొత్తంలో ఎవరికీ కూడా ఓటరు సమాచార స్లిప్పులను అందించొద్దని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లకు పలు సూచనలు చేశారు. గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ...అదేవిధంగా హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి పోస్టల్ బ్యాలెట్ సంబంధించిన పోలింగ్ సామగ్రి కిట్లను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్,స్థానిక తహసిల్దార్ విజయ్ కుమార్,ఆర్ఐ కృష్ణ, బి ఎల్ వో సూపర్వైజర్లు రాకేష్, శ్యాంసుందర్,బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్. పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...

### - కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క



ఏప్రిల్ 26,గోవిందరావు పేట ప్రజాకలం ప్రతినిది శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి సీతక్క విచ్చేసి గోవిందరావుపేట మండల కేంద్రం మరియు రాఘవ పట్నం గ్రామాల నుండి బి.ఆర్.ఎస్.పార్టీ నుండి బి.ఆర్.ఎస్.పార్టీ మండల అధ్యక్షులు సూరపనేని సాయి కుమార్ ఆధ్వర్యంలో సుమారుగా రెండు వందల మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, సీతక్క వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భముగా సీతక్క గారు మాట్లాడుతూ నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారందరికీ స్వాగతం తెలుపుతూ, ప్రతి ఒక్కరికీ అండగా నేను ఉన్నానని, అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ మహబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి, రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## అశోక్ నగర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం..

### - అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

### - ఆడబిడ్డలు చుట్టాలతో గ్రామంలో సంబరాలు....




ఏప్రిల్ 25, ఖానాపూర్ మండలం ప్రజాకలం : మండలంలో అశోక్ నగర్ గ్రామంలో బొడ్రాయి పండగ బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముంజల సాయిలు, గ్రామ పెద్దలు, అన్ని కుల సంఘాల పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవం బొడ్రాయి పండుగ నిర్వహించడం జరిగింది. బొడ్రాయి ఉత్సవాలలో భాగంగా మూడు రోజలు పూజలు పూర్తి చేసుకొని ఆడబిడ్డలతో పూజలు, హెూమం, కుంకుమ పూజ, బొడ్రాయి తల్లి కి జలాభిషేకం, వివిధ రకాల పూజలు పూర్తి చేసుకొని బొడ్రాయి ప్రతిష్టపన కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. బొడ్రాయి ప్రతిష్ట ఉదయం, 11 గంటల 29 నిమిషాలకు సమక్షంలో ప్రతిష్టాపన చేయగా , సాయంత్రం గ్రామ ఆడబిడ్డలు, మహిళలు బోనాలను పూలతో పసుపు కుంకుమ తో అలంకరించి బోనం పై దీపం నీ వెలగించి నూతన బొడ్రాయి కి ప్రదర్శనలు చేసిన అనంతరం ముత్యాలమ్మ తల్లి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ గ్రామంలో సందడి సందడిగా పండగ వాతావరణం నెలకొన్నది. అలాగే నేతకానీ గ్రామ కులసంఘం తరుపున గ్రామ బొడ్రాయి దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇకనుండి ప్రతి సవంత్సరం జరుగు దసరా పండుగకు పట్టు వస్త్రాలను సమర్పిస్తామని నేతకాని కులసంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు, అశోక్ నగర్ గ్రామ నేతకానీ పెద్దలు సభ్యులు అన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఆర్టీసీ కండక్టర్ కుమారుడు నియామకం..

### - ఈనెల 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మ్యాచ్



ఏప్రిల్ 26,నర్సంపేట ప్రజాకలం ప్రతినిది ఆర్టీసీ నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఎండీ. జానీపాషా కుమారుడు అష్రఫ్ పాషా అండర్ -16 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎన్నికై, ఈనెల 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియం లో తన సత్తా చూపించబోతున్నట్లు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టీ యూ. సీ- స్టాపు అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్. డబ్ల్యూ. యూ) నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు శుక్రవారం మీడియాకు తెలిపారు. అష్రఫ్ ప్రస్తుతం లక్నెపల్లి బిట్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్నాడు. గత నెల హైదరాబాద్ లో జరిగిన అండర్-16 సెలెక్షన్ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వందలాది క్రికెట్ ఆటగాళ్లకు సెలక్షన్స్ నిర్వహించారు. దానిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన అష్రఫ్ పాషా తెలంగాణ రాష్ట్రం నుండి ఒకే ఒక్క ఆటగాడిగా ఎన్నికవ్వడం విశేషం. ఆయన బ్యాటింగే కాకుండా ఆల్ రౌండర్ స్థాయిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియంలో ఈనెల 29, 30 తేదీలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించబోతున్నాడు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈనెల 29, 30 తేదీలలో అష్రఫ్ ఆడబోయే మ్యాచ్ లో విజయం సాధించాలని కోరుకుంటున్నారు.

## సెల్ టవర్ పై అనుమాన స్పందంగా భారీగా మంటలు

### ప్రమాదశాత్తువు షార్ట్ సర్కిల్ అయ్యిందా?

### ఎవరైనా పక్కా ప్లానింగ్ తో షార్ట్ సర్కిల్ జరిగేలా చేశారా



ఏప్రిల్ 26,పినపాక ప్రజాకలం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయి గూడెం గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఒక్కసారిగా మంటలు చెలరేగినాయి. అయితే అది షార్ట్ సర్కిల్ అంటూ పలువురు ప్రచారం చేస్తున్నారు. కానీ రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సెల్ టవర్ మంటలు చెలరేగడం పలు అనుమానాలకు దారితీస్తుంది అంటూ పలువురు రాజకీయ నాయకులు గుసగుసలాడుతున్నారు. అయితే ఇది ప్రమాదశాత్తునే షాట్ సర్కిల్ జరిగిందా!? లేదంటే ఎవరైనా పక్క ప్లాన్ తో ప్లాన్ చేసి షార్ట్ సర్కిల్ జరిగేలా చేశారా అనేది పోలీసు ఎంక్వయిరీలో బయటపడవలసి ఉంది అంటూ గ్రామస్తులు పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు.

## మృతిని శవయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్



ఏప్రిల్ 26, ప్రజాకలం ప్రతినిధి. (వరంగల్/పర్వతగిరి)శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన దద్దు రాజు యాక్సిడెంట్ అయి మరణించగా అతని శవ యాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, దొనికి కొమురయ్య, శ్రీనివాస్ కత్తుల, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి సర్వర్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నమ్మకమైన నాయకుడు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సేవకుడు


### - మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా.

### -రాగిడి లక్ష్మా రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించుకుందాం

ఉప్పల్ ఏప్రిల్ 26: రామం తపూర్ డివిజన్, ఈ రొజు ఉదయం గాంధీనగర్,శ్రీరామా కాలనీ లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు అద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముస్తాక్ -డివిజన్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు - రేపాక కుమారస్వామి, మధుసూదన్ రెడ్డి ,జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్, బొసాని పవన్,జహంగీర్,డాన్ శ్రీను,శంకర్ అన్న ,మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,గోపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంధ్య ,జానకి,స్వప్నా,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల ,భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు...



# చక్రం తిప్పిన చంద్రబాబు



విజయవాడ : ఏపీలో ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. ఎన్డిఏ కూటమిలో అభ్యర్థుల ఎంపిక చిత్ర విచిత్రంగా జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుండడం విశేషం. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి మధ్య పొత్తు కుదిరినప్పుడు.. బిజెపికి కేటాయించిన స్థానాల్లో.. ఆ పార్టీకి చెందిన సీనియర్లే పోటీ చేసేవారు. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ మూలాలు ఉన్నవారు అభ్యర్థులుగా బరిలో దిగేవారు. కానీ ఈసారి ఆ పరిస్థితి లేదు. పక్క పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యం ఇచ్చారు. ఎటువంటి బిజెపి నేపథ్యం లేని వారు సైతం టిక్కెట్లు దక్కించుకున్నారు. చివరి నిమిషం వరకు అనపర్తి, దెందులూరు విషయంలో పెను తుఫాన్ నడిచింది. అనపర్తి బిజెపికి కేటాయించడం, ఆ సీటును టిడిపి ఇన్చార్జ్ ఆశిస్తుండడం.. అదే సమయంలో అనపర్తి బదులు దెందులూరు చర్చకు రావడం.. అక్కడ టిడిపి ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ ఉండడంతో జఠిలంగా మారుతుందని అంతా భావించారు. కానీ ఇక్కడ వివాదం టీ కప్పులో తుఫానుగా మిగిలింది. అయితే ఇదంతా చంద్రబాబు వాడిన సేఫ్ గేమ్ గా ప్రచారం జరుగుతోంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్సభ తో పాటు ఏపీ అసెంబ్లీకి సైతం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. ఏపీలో మాత్రం నాలుగో విడత పోలింగ్ మే 13న జరగనుంది. అయితే ఎన్డీఏ మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియలో భాగంగానే నాలుగో విడత పోలింగ్ నకు చంద్రబాబు పావులు కదిపినట్లు వార్తలు వచ్చాయి. ఎన్డీఏలో ప్రధాన పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉంది. సహజంగానే సీట్ల కేటాయింపులో ఆ పార్టీపై ఒత్తిడి ఉంటుంది. ముఖ్యంగా బీజేపీకి పది అసెంబ్లీ సీట్లు ఇవ్వాలన్న విషయంలో టిడిపిలో తీవ్ర తర్జనభర్జన జరిగింది. బిజెపికి కేటాయించిన సీట్లు టిడిపికి పట్టు ఉన్నవే. పైగా అక్కడ సీనియర్లు ఉన్నారు. ఈ తరుణంలో చంద్రబాబు పురందేశ్వరితో కీలక చర్చలు జరిపారు. అనపర్తిని బిజెపికి విడిచి పెట్టాలని పురందేశ్వరి కోరారు. అయితే ఆ సీటు సోము వీర్రాజు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయనకు బదులు గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన శివరామ కృష్ణంరాజుకు టికెట్ ఇచ్చారు. అయితే అప్పటికే టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరును అధిష్టానం ప్రకటించి ఉంది. దీంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. గత ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన వ్యక్తికి ఎలా టిక్కెట్ ఇస్తారని నల్లమిల్లి ప్రశ్నించేసరికి అది ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. బిజెపితో పాటు టిడిపి పై ముప్పేట ఒత్తిడి పెరిగింది. గెలిచిన సీటు కావడంతో ఆ రెండు పార్టీలు ఆలోచనలో పడ్డాయి. అనపర్తి బదులు దెందులూరు ఇస్తే తీసుకుంటామని బిజెపి ముందుకు వచ్చింది. దెందులూరులో బిజెపికి సీనియర్ నేత గారపాటి చౌదరి ఉన్నారు. అయితే అక్కడ కూడా చింతమనేని ప్రభాకర్ రూపంలో బలమైన అభ్యర్థి టిడిపికి ఉన్నారు. పైగా ఈ రెండు సీట్లు బిజెపికి కేటాయిస్తే.. వైసిపి గెలిచే ఛాన్స్ ఉందని అంతర్గత సర్వేల్లో తేలింది. అదే జరిగితే ఓడిపోయిన సీట్లను చంద్రబాబు తమకు అంటగట్టారన్న అపవాదు పడుతుంది. అందుకే అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి పంపించి ఆ పార్టీ అభ్యర్థిని చేశారు. చింతమనేని ప్రభాకర్ కు లైన్ క్లియర్ చేశారు. మొత్తానికైతే చంద్రబాబు ఆడిన సేఫ్ గేమ్ లో బిజెపి పావుగా మారిందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**టీడీపీ నేతలే...కూటమి అభ్యర్థులు**

ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. సాధారణంగా అధికారపక్షం నుంచి విపక్షంలోకి.. విపక్షం నుంచి అధికారపక్షంలోకి వలసలు సాగుతుంటాయి. కానీ ఏపీలో విచిత్రంగా నేతల చేరికలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి కట్టిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ 31 అసెంబ్లీ, 8 పార్లమెంటు స్థానాలను వదులుకుంది. ఈ లెక్కన తాను వదులుకున్న స్థానాల్లో బిజెపి, జనసేన నేతలు పోటీ చేయాలి. కానీ ఆ రెండు పార్టీలకు సరైన అభ్యర్థులు లేరు. దీంతో రాత్రికి రాత్రే టిడిపి నేతలు ఆ రెండు పార్టీల్లో చేరుతున్నారు. ఆ పార్టీ అభ్యర్థిగా మారుతున్నారు. తాజాగా అనపర్తి టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థి కావడం విశేషం. అయితే టిడిపి నేతలకు కండువా కప్పి తన పార్టీ అభ్యర్థిగా తొలుత ప్రకటించిన వారు మాత్రం పవన్ కళ్యాణే. భీమవరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత పులపర్తి ఆంజనేయులకు జనసేనలోకి రప్పించారు. జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. అది మొదలు చాలామంది టీడీపీ నాయకులకు జనసేనలోకి రప్పించి టికెట్లు కట్టబెట్టారు. ఈ సంస్కృతి బిజెపిలో సైతం కనిపిస్తుండడం విశేషం. దీని వెనుక చంద్రబాబు చతురత ఉంది. పొత్తులో భాగంగా సీట్లు కోల్పోవడంతో టీడీపీలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. దానిని అధిగమించేందుకు చంద్రబాబు ఇలా ప్లాన్ చేసినట్లు ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. మొన్న ఆ మధ్యన అవనిగడ్డకు చెందిన టిడిపి సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్ జనసేనలో చేరారు. పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించారు. కానీ అక్కడ జనసేన నుంచి పోటీ చేసేందుకు సరైన అభ్యర్థి లేకుండా పోయారు. ఐవిఆర్ఎస్ సర్వేలో సైతం జనసేన నేతలకు సానుకూలత రాలేదు. దీంతో పవన్ పునరాలోచనలో పడ్డారు. మండలి బుద్ధ ప్రసాద్ ను జనసేనలోకి రప్పించి టికెట్ కేటాయించారు. పాలకొండలో కూడా సేమ్ సీన్. టిడిపి ఇన్చార్జిగా ఉన్న నిమ్మక జయకృష్ణను జనసేనలోకి రప్పించి టికెట్ కేటాయించారు. ఇప్పుడు బిజెపి ఆ పరిస్థితికి వచ్చింది. పొత్తులో భాగంగా ఆ పార్టీకి అనపర్తి సీటు కేటాయించారు. అక్కడ బిజెపి అభ్యర్థిని సైతం ప్రకటించింది. కానీ ఆ నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీ తీరుపై ఆగ్రహం చెందారు. అదే సమయంలో బిజెపి ప్రకటించిన అభ్యర్థిపై అనుమానాలు ఉన్నాయి. అక్కడ ఆయన వైసీపీ అభ్యర్థి పై నెగ్గుకు రాలేరని ప్రచారం బలంగా జరిగింది. దీంతో అక్కడ బిజెపి ఒక ఆలోచనకు వచ్చింది. నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి రప్పించి టికెట్ కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఆయన విజయవాడబిజెపి కార్యాలయానికి వెళ్లి కండువా మార్చుకున్నారు. అనపర్తి బిజెపి అభ్యర్థిగా మారిపోయారు. పేరుకే పొత్తు కానీ, పేరుకే సీట్ల కేటాయింపు కానీ.. బిజెపి, జనసేనకు కేటాయించిన సీట్లలో టిడిపి నేతలే పోటీ చేస్తుండడం గమనార్హం.

# ఎన్నికలలో సూపర్ స్టార్ ను లాగొద్దు

హైదరాబాద్ : ఎన్నికల ప్రసంగంలో పవన్ కల్యాణ్ ..సూపర్ స్టార్ కృష్ణను విమర్శించారని తెలిసిన షాక్ కు గురయ్యారని నటుడు నరేష్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. కృష్ణ గారి మనసు బంగారమన్నారు. పార్లమెంటు సభ్యుడిగా నైతిక విలువలకు పెద్దపీట వేశారని.. సినీ రంగానికి, రాజకీయ రంగానికి ఆయన అందించిన సేవలు గొప్పవన్నారు. కృష్ణ తన రాజకీయ ప్రసంగాల్లో ఎప్పుడూ వ్యక్తిగతంగా ఎవర్నీ కించపర్చలేదన్నారు. భవిష్యత్ లో అలాంటి మాటలు ఇక పవన్ అనవద్దని పవన్ను కోరారు. ఓ నటుడిగా, రాజకీయ నాయకుడిగా పవన్ కల్యాణ్ అంటే తనకెంతో గౌరవం ఉందని నరేష్ తెలిపారు. పవన్ లో తాను ఏపీ భవిష్యత్ ను చూస్తున్నాను అని నరేశ్ మరోట్వీట్ లో వెల్లడించారు. ఏపీకి పునర్ వైభవం కల్పించేందుకు ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించాలని బీజేపీ మాజీ యువజన అధ్యక్షుడిగా, పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శిగా కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్న పవన్ కల్యాణ్.. తనపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యక్తిగత దూషణల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గతంలో రాజకీయ నేతలు ఎంత హుందాగా ఉండేవారో చెప్పుకొచ్చారు. అలాంటి హుందా రాజకీయాల్లో కృష్ణ – ఎన్టీఆర్ మధ్య జరిగిన రాజకీయాల్ని ప్రస్తావించారు. అప్పట్లో ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా సూపర్ స్టార్ కృష్ణ కాంగ్రెస్ లో ఉండేవారని, ఎన్టీఆర్ ను కృష్ణ విమర్శించినా... ఎన్టీఆర్ ఎప్పుడూ కృష్ణను పల్లెత్తు మాట అనలేదని అన్నారు. అయితే ఇలా ప్రసంగించి నాలుగు రోజులు దాటిపోయిన తర్వాత నరేష్ స్పందించారు. నరేష్ తల్లి విజయనిర్మల, కృష్ణ భార్య భర్తలు. నరేష్ తో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు చాలా సార్లు ప్రకటించారు. ఇప్పుడు ఈ అంశంలో పవన్ కల్యాణ్ .. సూపర్ స్టార్ కృష్ణను ఏమీ విమర్శించకపోయినా అప్పటి రాజకీయాల గురించి మాత్రమే ప్రస్తావించినా.. ఏదో వివాదం ఉందన్నట్లుగా ట్వీట్ చేయడం దుమారం రేగుతోంది. నరేష్ అటెన్షన్ కోసం ప్రసంగించిన ఐదు రోజుల తర్వాత స్పందించారు. అంతే కాదు ఓ వైసీపీ సానుభూతిపరుడి వీడియోను షేర్ చేశారు.

# హిందూపురంలో త్రిముఖ పోటీ

అనంతపురం : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి బరిలోకి దిగుతానని పరిపూర్ణానంద స్వామిజీ పలుమార్లు చెప్పారు. హిందూపురం బీజేపీ అభ్యర్థిగా తానే పోటీలో ఉన్నానని సైతం చెప్పారు. కానీ టిడిపి, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా హిందూపురం నుంచి పరిపూర్ణానంద స్వామి అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ అనుకొని పరిణామాలతో హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథికి ఛాన్స్ ఇవ్వడంతో పరిపూర్ణానంద స్వామిజీ తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. బీజేపీ అధిష్టానంతో చర్చల అనంతరం తన రాజకీయ భవిష్యత్తు ప్రకటిస్తానని చెప్పిన పరిపూర్ణానంద స్వామిజీ హిందూపురం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ గత రెండు ఎన్నికల్లో విజయం సాధించారు. ఈసారి ఎలాగైనా నెగ్గి, హ్యాట్రిక్ కొట్టాలని బాలయ్య భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయన సతీమణి వసుంధర దేవి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ ఓట్లు అడుగుతున్నారు. చంద్రబాబు హయాంలోనే హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటూ బాలకృష్ణ సభల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ వస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి తీరుతానని ఎమ్మెల్యే బాలకృష్ణ దీమా వ్యక్తం చేస్తున్నారు. హిందూపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు వైసీపీ నెగ్గలేదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే హిందూపురంలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఈసారి ఎలాగైనా హిందూపురంలో వైసిపి జెండా ఎగరేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. హిందూపురం వైసీపీ అభ్యర్థిగా కురుబ సామాజిక వర్గానికి చెందిన దీపికా రెడ్డి ఈసారి వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలే తమను గెలిపిస్తాయని అభ్యర్థి దీపికా రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. హిందూపురం పార్లమెంట్ నుంచి పోటీ చేయాలన్న ఆశలు గల్లంతు కావడంతో స్వామిజీ కీలక నిర్ణయం తీసుకున్నారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ నేత బికే పార్థసారని కూటమి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన పరిపూర్ణానంద స్వామిజీ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గత ఆరు నెలలుగా హిందూపురం వ్యాప్తంగా స్వామిజీ తన ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నియోజకవర్గంలో హిందుత్వాన్ని బోధిస్తూ హిందూపురంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా తాను కృషి చేస్తానంటూ ప్రజలకు హామీలు ఇస్తున్నారు. ఇప్పటివరకు హిందూపురంలో తెలుగుదేశం, వైసిపి పార్టీల మధ్య ప్రధాన పోటీ అని అంతా అనుకున్నారు. అయితే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పరిపూర్ణానంద స్వామిజీ నామినేషన్ వేయడంతో త్రిముఖ పోరు మొదలైంది. అయితే పరిపూర్ణానంద స్వామిజీ.. బాలకృష్ణ ఓట్లు చీల్చుతారా, లేక వైసీపీ వర్గీయుల ఓట్లు క్యాష్ చేసుకుంటారా అనేది నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.

# రూ.20లకే రైల్వే ఎకానమీ మీల్స్....

తిరుపతి : దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో రూ.20కే భోజనం కొనుగోలు చేసే సదుపాయాన్ని ఐఆర్సిటిసి ప్రారంభించింది. రైలు ప్రయాణాల్లో భోజనం చేయాలంటే జేబులు ఖాళీ కావడంతో పాటు నాణ్యత లేని నాసిరకం భోజనాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ప్రయాణికుల్ని నిలువు దోపిడీకి గురి చేస్తుండటంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో కొద్ది రోజులుగా తక్కువ ధరలకే నాణ్యమైన ఆహారాన్ని విక్రయించే విషయంలో ఐఆర్సిటిసి ప్రయోగాలు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో విజయవాడ డివిజన్లోని విజయవాడ ఉ రాజమండ్రి రైల్వే స్టేషన్లో భోజనం తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. రైలు ప్రయాణీకులకు సరసమైన, నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ భోజనాలు ప్లాట్ఫారమ్లపై జనరల్ కోచ్ల దగ్గర అందుబాటులో ఉంచుతున్నట్టు అధికారులు ప్రకటించారు. రైలు ప్రయాణీకులకు నాణ్యమైన, సరసమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని అందించడానికి, భారతీయ రైల్వేలు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్తో కలిసి "ఎకానమీ మీల్స్" ప్రవేశపెట్టాయి. వేసవిలో ప్రయాణీకుల రద్దీని అంచనా వేస్తూ, రైలు ప్రయాణీకుల్లో ముఖ్యంగా జనరల్ కోచ్లలో ప్రయాణించే వారికి సరసమైన ధరలో రెండు రకాల భోజనాలు అందిస్తున్నారు. ఈ రకం భోజన కౌంటర్లు భారతీయ రైల్వేలలో 100కి పైగా స్టేషన్లలో దాదాపు 150 కౌంటర్ల ద్వారా అందిస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఎకానమీ మీల్స్ సదుపాయాన్ని 12 స్టేషన్లలో అందిస్తున్నారు. ప్రయాణీకులకు ఈ భోజనాన్ని అందించడానికి 23 కౌంటర్లు ఏర్పాటు చేవారు. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రల్లోని హైదరాబాద్, విజయవాడ, రేణిగుంట, గుంతకల్, తిరుపతి, రాజమండ్రి, వికారాబాద్, పాకాల, ధోనే, నంద్యాల, పూర్ణ, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లలో ఎకానమీ మీల్స్ అందుబాటులో ఉంటాయి. విజయవాడ డివిజన్లో, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలో రిఫ్రెష్మెంట్ రూమ్లతో పాటు జన్ ఆహార్ యూనిట్లలో కూడా రూ.20కే భోజనం విక్రయిస్తున్నారు. ప్రయాణికులపై ఏ మాత్రం భారం పడకుండా రూ. 20లకే ఈ భోజనాలను విక్రయిస్తారు. ప్రయాణీకులకు సంతృప్తికరమైన భోజనం తక్కువ ధరకే లభిస్తుందని చెబుతున్నారు. తేలికపాటి భోజనం కోరుకునే వారికి రూ. 50/– స్నాక్ మీల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా, ఎకానమీ మీల్స్ కొనుగోలు చేయడానికి వీలుగా ప్లాట్ఫారమ్లలో సాధారణ సెకండ్ క్లాస్ కోచ్ల దగ్గర ఉండే కౌంటర్లలో ఈ భోజనం, తాగు నీరు అందుబాటులో ఉంచుతున్నారుప్రయాణికులు నేరుగా ఈ కౌంటర్ల నుండి వారికి కావాల్సిన భోజనం కొనుగోలు చేయొచ్చు. గత ఏడాది దేశ వ్యాప్తంగా దాదాపు 51 స్టేషన్లలో విజయవంతంగా ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారతీయ రైల్వేలు ఈ కార్యక్రమాన్ని గణనీయంగా విస్తరించినట్టు విజయవాడ డిఆర్ఎం తెలిపారు. దేశంలో 100 స్టేషన్లలో దాదాపు 150 సేల్స్ కౌంటర్లు పని చేస్తున్నాయి. సమీప భవిష్యత్తులో మరిన్ని స్టేషన్లకు ఈ సేవల్ని విస్తరిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రయాణ సమయంలో సౌలభ్యంతో పాటు ప్రజలకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ఎకానమీ మీల్స్ లక్ష్యమని డిఆర్ఎం నరేంద్ర పాటిల్ చెప్పారు. ఎకానమీ మీల్ ప్యాక్లో 175 గ్రాముల బరువైన ఏడు పూరీలు, ఆలూ వెజ్ ఫ్రై, చిన్న పచ్చడి ప్యాకెట్ రూ.20కే అందిస్తారు. ఎకానమీ మీల్స్లో 200గ్రాముల లెమన్ రైస్ విత్ పికెల్, కర్డ్ రైస్ విత్ పికెల్, పులిహారను కూడా రూ.20కే విక్రయిస్తారు. స్నాక్ కంబో మీల్స్లో ప్రాంతాల వారీగా అందుబాటులో ఉండే ఆహారాన్ని రూ.50కు విక్రయిస్తారు.

# 62 వేల మంది వలంటీర్ల రాజీనామా.. కోర్టుకు చేరిన కథ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వాలంటీర్ల అంశం కీలకంగా మారింది. ఇప్పుడీ విషయం హైకోర్టుకు కూడా చేరింది. ఎన్నికల ప్రక్రియలో వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో వారిలో చాలా మంది రాజీనామాలు చేస్తున్నారు. వారితో వైసీపీ నేతలు బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికల్లో వారిని బూత్ ఏజెంట్లుగా పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఈ క్రమంలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ హైకోర్టులో వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించకుండా చూడాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు జరిగాయి. వాదనల సందర్భంగా 62 వేల మంది వాలంటీర్లు ఇప్పటి వరకూ రాజీనామా చేశారని ఈసీ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అలాగే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున 900 మంది వాలంటీర్లపై చర్యలు తీసుకున్నామన్నారు. రాజీనామా చేసిన వాలంటీర్ల విషయంలో ఈసీ ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. రాజకీయ కారణాలతోనే వాలంటీర్లతో రాజీనామాలు చేయిస్తున్నారని వారితో పార్టీ ప్రచారం చేయించుకుంటున్నందున రాజీనామాలను ఆమోదించుకండా చూడాలని పిటిషన్ తరపు న్యాయవాది కోరారు. అయితే రాజీనామాలు చేసిన వారిపై ఈసీకి ఎలాంటి అదుపు ఉండదని ఈసీ తరపు లాయర్ స్పష్టం చేశారు. కానీ ఆర్టికల్ 324 ప్రకారం ఈసీకి సర్వాధికారాలు ఉంటాయని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై సమగ్రమైన అఫిడవిట్ దాఖలు చేయాలని ఈసీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. ఏపీలో రెండున్నర లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. వారు అధికార పార్టీ కోసం పని చేస్తున్నారన్న ఆరోపణలు చాలా రోజుల నుంచి ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఓటర్లను బెదిరిస్తారన్న ఫిర్యాదులు వెళ్లడంతో వారి ద్వారా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ఓటర్లకు చేరకూడదని.. ఈసీ ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో వారి పనితీరును నిలువరించింది. వాలంటీర్లు అంతా వైసీపీ కార్యకర్తలేనని ఆ పార్టీ నేతలు చెబుతూ ఉంటారు. ఈ క్రమంలో వాలంటీర్లతో వైసీపీ నేతలు రాజీనామాలు చేయిస్తున్నారు. వారిని ఎన్నికల ప్రచారంలో వినియోగించుకోవడంతో పాటు బూత్ ఏజెంట్లగా పెడతామని ప్రకటిస్తున్నారు. వాలంటీర్లు ప్రతి యాభై ఇళ్లకు ఒకరు ఉంటారు. వారు బూత్ ఎజెంట్లుగా కూర్చుంటే.. ఓటు వేయడానికి వచ్చిన వారికి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని.. ఓటర్లను బెదిరిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే వారిని పోలింగ్ బూత్ లలోకి వెళ్లకుండా నియంత్రించేందుకు ఇతర పార్టీలు న్యాయపోరాటం చేస్తున్నాయి.

# ఆస్తులు లెక్కలు.... షర్మిల సైలెన్స్ పై అనుమానాలు

కడప : సోదరుడు జగన్ను షర్మిల వ్యతిరేకించడానికి ప్రధాన కారణం ఆస్తి వివాదాలే. పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని తనకు పంచలేదన్న బాధ ఆమెలో ఉంది. అన్న రాజకీయ ఉన్నతి కోసం ఎంతో బాధపడ్డానని.. కానీ అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం మానేశారని జగన్ పై షర్మిల ఆగ్రహంగా ఉన్నారు. రాజకీయంగా విభేదించడానికి అదే ప్రధాన కారణం. అయితే తాజాగా తన ఆఫిడవిట్లో అన్న, వదినల నుంచి అప్పు తీసుకున్నానని షర్మిల కొంత మొత్తాన్ని చూపడం వ్యూహంగా తెలుస్తోంది. ఆ అప్పులనే ఆస్తులుగా పరిగణించాలని జగన్ తేల్చి చెప్పి ఉండవచ్చు. అంతటితో సంతృప్తి పడాలని చెప్పి ఉండవచ్చు. అయితే షర్మిల మాత్రం మాటల్లో చెప్పలేని బాధను వ్యక్తం చేస్తున్నారు. తన పిల్లలకు ఏమీ ఇవ్వలేకపోయాను అన్న బాధ ఆమెలో కనిపిస్తోంది. అయితే ఆమె ముందు న్యాయపోరాటం ఆప్షన్ ఉంది. పిత్రార్జితంలో వాటా కూడా పొందే ఛాన్స్ కనిపిస్తోంది. కానీ ఆమె న్యాయపోరాటానికి ముందుకు రాకపోవడం విశేషం. అయితే అన్నతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. చివరకు మేనల్లుడి వివాహానికి కూడా జగన్ వెళ్లలేని పరిస్థితికి అవి చేరుకున్నాయి. అయితే షర్మిల తాజా అఫిడవిట్లో అప్పుల వివరాలు ప్రస్తావించేసరికి వారి మధ్య ఆస్తి వివాదాలు మరోసారి ప్రస్తావనకు వచ్చాయి. అయితే షర్మిల ఇంతలా బాధపడే కంటే అన్న పై న్యాయపోరాటం చేస్తే న్యాయం జరిగేది. ఎన్టీఆర్ ఎప్పుడో ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పిస్తూ చట్టం తెచ్చారు. పిత్రార్జితంగా వచ్చిన ఆస్థిలో పిల్లలతో పాటు తల్లికి వాటా ఉంటుంది. అయితే వైయస్ ఆస్తులు ఏంటన్నది తెలియడం లేదు. సీఎం కాక మునుపు ఆయన హైదరాబాదులో ఇంటిని అమ్మకానికి చూపారు. కానీ ఆయన సీఎం అయిన తర్వాత కుమారుడు జగన్ రంగంలోకి దిగారు. పెద్ద ఎత్తున ఆస్తులు సమకూర్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ ఆస్తులు పిత్రార్జితం కింద రావు. ఇప్పుడు షర్మిల పడుతున్న బాధ అదే. అలా వైయస్ సంపాదించిన ఆస్తులన్నీ ఇప్పుడు జగన్ చేతిలో ఉన్నాయి. అలాగని అవన్నీ పిత్రార్జితంగా చూపుతామంటే కాదు. జగన్ తనకు తానుగా ఉదార స్వభావంతో



షర్మిలకు ఇస్తే ఏ ఇబ్బంది ఉండేది కాదు. కానీ సోదరికి ఇచ్చిన అప్పులనే ఆస్తులుగా చూసుకోవాలని చెప్పినట్టు ఉన్నారు. ఒకవేళ అది అప్పులు అయి ఉంటే.. విభేదాలు తారాస్థాయికి చేరుకున్న తరుణంలో ఏనాడో షర్మిల వాటిని తీర్చి ఉండేవారు కదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే చాలా వరకు ఆస్తులను జగన్ సైతం తన అఫిడవిట్ లో చూపలేదు. లోటస్ పాండ్ ఎవరిది? తాడేపల్లి ప్యాలెస్ ఎవరిది? యలహంక ప్యాలెస్ ఎవరిది? బెంగళూరు మంత్రి మాల్ ఎవరిది? పులివెందుల, కడప నగరాల్లో భవనాలు ఎవరివి? అన్నది పొందుపరచలేదు. కానీ అవన్నీ అక్రమ మార్గంలో సమకూర్చుకున్నవన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే షర్మిల వాటిపై న్యాయపోరాటం చేయలేరు. పిత్రార్జితంగా చూపించలేరు. తన అన్న తనంతట తానుగా పంచి ఇస్తే మాత్రమే షర్మిల తీసుకోగలరు. కానీ జగన్ ఆ పని చేయడం లేదు. అందుకే రాజకీయంగా దెబ్బతీసి తన పంతాన్ని నెగ్గించుకోవాలన్న ఆలోచనలో షర్మిల ఉన్నారు. అంతకుమించి వేరే ఆలోచన కనిపించడం లేదు.

# ఓ వైపు కరెంట్... మరో వైపు నీరు

గుంటూరు : ఏపీలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. రాష్ట్రంలో వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ పంపిణీ సంస్థల్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఇంధన శాఖ అధికారులతో సిఎస్ సమీక్షించారు. విద్యుత్ డిమాండుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది జూన్ వరకూ ఎదురయ్యే విద్యుత్ డిమాండుకు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు తగిన విధంగా విద్యుత్ ఉత్పత్తికి సరఫరాకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా వీలైనంత వరకూ విద్యుత్ కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ ఏడాది జూన్ వరకూ రోజు వారీ విద్యుత్ డిమాండు ఏవిధంగా ఉంటుందనేది అంచనా వేశారు. ఏప్రిల్ నెలలో 245 మిలియన్ యూనిట్లు, మేలో 236 మిలియన్ యూనిట్లు, జూన్ లో 253 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేసినట్టు అధికారులు వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు సరాసరిన 245 నుండి 250 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని వివరించారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ను సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం జరుగుతోందని సిఎండి తెలిపారు. సాధ్యమైనంత వరకూ విద్యుత్ డిమాండుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెప్పారు. వివిధ విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో రోజువారి బొగ్గ నిల్వలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్టు సిఎస్కు వివరించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఆయా విద్యుత్ పంపిణీ సంస్థలు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తికి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో తాగునీరు, ఉపాధి హామీ పనులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా పరిస్థితులపై సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి పనులు నిర్వహించిన కూలీలకు సకాలంలో కూలి సొమ్ము చెల్లించాలని చెప్పారు. ప్రకాశం బ్యారేజి నుండి మరియు నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో సకాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి గల ఆవాసాలు, కాలనీలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేసే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటి కప్పుడు పరిశీలించి ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు.


NCCF
కందులు, నల్ల కందులు, పెసలు పండించడం
మొత్తం ఉత్పత్తులపై MSP రావాలి
దేశాన్ని ఆత్మనిర్భర్ చేయాలి
ఒకవేళ రైతులకు MSP ధరల కంటే అధిక మొత్తం దొరుకుతుంటే
వారు బజారు లో కూడా అమ్ముకోవడం లో స్వతంత్రులు.
MSP యొక్క ఈ పథకం ద్వారా లాభాన్ని పొందడం కోసం https://esamridhi.in/#/
లేదా https://nccf india.com/registration లో మీ నమోదు చేసుకోండి.
నమోదు చేసుకోవడం కొరకు
QR Code స్కాన్ చేయండి
ఈ-సమృద్ధి పోర్టల్
NCCF వెబ్ పోర్టల్
విత్తనకి ముందుగా నమోదు
కారణంగా తర్వాత పంట
సాగు విస్తీర్ణం గణనీయంగా
పెరుగుతుందని భావిస్తున్నారు
నమోదు కొరకు: https://esamridhi.in/#/ లేదా https://nccfindia.com/registration కు సందర్శించండి

# కులనిర్మూలనలో సవాళ్లు

పార్టు 1



భారత దేశంలో బుద్ధుడు, జైన మహావీరుడు వంటి తాత్వికులు, రామానుజుడు, చైతన్య మహాప్రభూ, గురు నానక్ వంటి భక్తి ఉద్యమవేత్తలు, వేమన, కబీర్ వంటి కవులు, స్వామి దయానంద సరస్వతి, స్వామి వివేకా నంద వంటి హిందూ సంస్కరణ వాదులు, రామ్ మోహన్ రాయ్, గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నాయకులూ తమ బోధనల ద్వారా సమాజాన్ని మార్చడానికి ఎంతో కృషి చేసినప్పటికీ గత రెండు వేల సంవత్సరాల నుండి పాతుకుపోయిన కుల వ్యవస్థను, దాని వివక్షాపూరిత విధానాన్ని తొలగించలేకపోవడం గొప్ప చారిత్రక విషాదం.

వేల సంవత్సరాల కులవ్యవస్థపై ఇప్పటికీ సరైన అవగాహన లోపించడం మొదటి సవాలు. స్వామి దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, గాంధీ, సర్వేపల్లి రాధాకృష్ణ వంటి ఆధునిక మేధావులు సైతం కుల వ్యవస్థను ఖండిస్తూనే 'వర్ణ వ్యవస్థను' సమర్థించారు! ఆధునిక యుగంలో వారు ఊహించే 'వర్ణ వ్యవస్థ' అనుసరణీయమా? సాధ్యమా? అప్పటి వర్ణ వ్యవస్థ ఇప్పుడు ఉందా?

ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో రాజకీయ పార్టీలు సిగ్గు పడకుండా(లేకుండా) ఆయా నియోజక వర్గాల్లో కులసమీకరణలనుబట్టి తమ అభ్యర్థులను ప్రకటించడం ఆనవాయితీ. బడుగువర్గాల చెందిన వారు సైతం తమ పేరు చివర సగర్వంగా కులం తోకను తగిలించుకొని తిరగడం చూస్తున్నాం. ఉన్నత కులంవారిమని విర్రవీగే వారు పెట్టుకోగాలేనిది, మేము పెట్టుకొంటే తప్పేమిటనే భావనతోపాటు, కుల తాదాత్మ్య రాజకీయాలు (caste identity politics) ప్రస్తుత సమాజంలో ఊపందు కోవడం మరో కారణం. బుద్ధిజీవులు కూడా కులమనేది భారత సామాజిక సత్యంగా ఆమోదించి, ఇది భరించాల్సిన అనివార్యమైన దుర్మార్గంగా గుర్తించి నిర్లిప్తతతో చేతులు ఎత్తేసారు. అయితే, ఒక బడుగు కులానికి చెందిన వ్యక్తి 'ఉన్నత కులానికి' చెందిన స్త్రీని ప్రేమించినా, పెళ్లిచేసుకున్నా-వారిద్దరూ కుల 'గౌరవ హత్యలకు' (honour killing) బలైనపుడు కులవ్యవస్థ రాక్షస నగ్న స్వరూపం బట్టబయలై సభ్య సమాజాన్ని భయకంపితం చేస్తుంది. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు మేధావులనబడేవాళ్లు మొక్కుబడిగా ఖండించి తరువాత ఏమీ జరగనట్లు ప్రవర్తించడం మామూలే. పై కారణాలవల్ల కులవ్యవస్థను శాస్త్రీయంగా అర్థంచేసుకొని ఎదిరించడానికి చాలామంది సిద్ధంగా లేరనేది సుస్పష్టం.

భారతదేశంలో కులవ్యవస్థ ఆవిర్భావాన్ని, దాని పరిణామాన్ని, కులనిర్మూలనలో ఎదురయ్యే సవాళ్ళని పరిశీలిద్దాం.

**కుల వ్యవస్థ పుట్టుపూర్వోత్తరాలు**

ప్రాచీన ఈజిప్టు సామాజిక వర్గాలకీ, భారత దేశంలోని కుల వ్యవస్థకి కొన్ని పోలికలు ఉన్నప్పటికీ ప్రపంచంలోనే ప్రత్యేకమైన లక్షణాలు కలది మన దేశంలోని కుల వ్యవస్థ. కులం అనే పదం పోర్చుగీసు భాషాపదం క్యాస్ట (Casta) నుండి పుట్టింది. జాతి, వంశపారంపర్యం, స్వచ్ఛమైన అనే అర్థంలో కులం పదాన్ని వాడారు. ప్రాచీన భారతంలో కుల వ్యవస్థకి మారుగా వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించేవారు. వర్ణం అంటే రంగు అని అర్థం కూడా వుంది. ఋగ్వేదంలో నల్లని చర్మం కలవారు (కృష్ణ త్వక్), నల్లని యోని నుండి పుట్టినవారి (కృష్ణ యోనిజా) గురించి ప్రస్తావించారు. "ఇంద్రుడు నల్లని చర్మం కలవారిని జయించాడు" (ఋగ్వేదం 1-30-8) అనీ, అలాగే "ఇంద్రుడు కృష్ణ యోనిజాలను నాశనం చేసాడని"(ఋగ్వేదం 2-20-7) అనీ చెప్పారు. అయితే, రంగుని బట్టి వర్ణాన్ని నిర్ణయించేవారని కచ్చితంగా చెప్పలేము. ఎందుకంటే, హిందువులు అత్యంత భక్తితో పూజించే రాముడు, కృష్ణుడు, అలాగే పార్వతి,కాళీ, ద్రౌపతి నల్లనివారే!

వర్ణాశ్రమ ధర్మం పుట్టుక గురించి మొదట ఋగ్వేదంలోని పురుషసూక్తంలో చెప్పారు. "భగవంతుని (పురుషుని) ముఖం నుండి బాహ్మణులు, బాహువుల నుండి క్షత్రియులు, ఉదరం నుండి వైశ్యులు, కాళ్లనుండి శూద్రులు జన్మించారు (ఋగ్వేదం 10 మండలం :1-2 శ్లోకాలు)." ఋగ్వేద కాలంలో వర్ణ వ్యవస్థ వంశపారంపర్యంగా నిర్ణయించేవారు కాదు. పుట్టుకను బట్టి కాకుండా వృతినిబట్టి, సామర్థ్యాన్ని బట్టి వ్యక్తి వర్ణాన్ని నిర్ణయించేవారు. ఒక వ్యక్తి పుట్టిన వర్ణం నుండి మరో వర్ణానికి మారే అవకాశంకూడా ఉండేది. "నేనొక కవిని. మా నాన్న వైద్యుడు. మా అమ్మ తిరుగలిలో మొక్కజొన్నలు ఆడిస్తుందని" ఒక ఋగ్వేద ఋషి చెప్పాడు. విశ్వామిత్రుడు క్షత్రియుడు అయినప్పటికీ, తపస్సు చేసి బ్రహ్మర్షిగా మారిన సంగతి తెలిసేందే. సత్య, త్రేతా, ద్వాపర యుగాలలో వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించేవారని వేదాలు, పురాణాలు, రామాయణ, భారతాది ఇతిహాసాలు పేర్కొన్నాయి.

ధర్మ శాస్త్రాలైన నారద, పరాశర, యాజ్ఞవల్క్య, మను స్మృతిలలో సైతం ఏ వర్ణాలవారు ఏ వృత్తులను చేపట్టాలనేది నిర్ణయించారు. మనుస్మృతి ఏ వర్ణాల వారు ఏ వృత్తులను చేయాలో కచ్చితంగా నిర్దేశిస్తూ "బ్రాహ్మణులు విద్యార్జన, విద్యాబోధన, బిక్షమెత్తుకునే వృత్తి (యాచక, అధ్యాపన, అధ్యాయన) చేపట్టడంబీ క్షత్రియులు ప్రజలను కాపాడ్డం (ప్రజానామ్ రక్షణం)బీ వైశ్యులు వ్యాపారం, పశుపోషణ, విద్యార్జన (వణిక్పథం, పశూనాం రక్షణం, అధ్యయనం) " పైన పేర్కొన్న మూడు వర్ణాల వారిని ఎలాంటి ఈర్షాసూయలు లేకుండా సేవచేయడం శూద్రుల ఏకైక కర్తవ్యం (ఏకమేవ శూద్రస్య ప్రభుకర్మ సమాదిశత్, ఏతేషామేవ వర్ణానాం శుశ్రుతాస్య న అసూయాయ)" అని స్పష్టం చేస్తుంది. వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించని వారిపై తీసుకోవాల్సిన చర్యలు, విధించాల్సిన శిక్షలను కూడా మనుస్మృతి పేర్కొన్నది.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు కూడా వర్ణాశ్రమ ధర్మాన్ని దైవనిర్మిత వ్యవస్థగా ప్రకటిస్తూ "మనుషుల గుణాలను, కర్మలను బట్టి నేను నాలుగు వర్ణాల వ్యవస్థను నిర్మించానని(చాతుర్వర్ణం మయా సృష్టం, గుణ, కర్మ విభాగశ: భగవద్గీత అధ్యాయం 3 -13 వ శ్లోకం)" చెప్పాడు. భగవద్గీతలో కూడా నాలుగు వర్ణాలవారి వృత్తులను మనువు లాగే కేటాయిస్తూ "బ్రాహ్మణుడు స్వభావ సిద్ధంగా జ్ఞానం, తపస్సు, ధర్మాని పాటించాలని (జ్ఞానం, విజ్ఞాన మాస్తిక్యం, తపః), క్షత్రియులకు యుద్ధములో వీరత్వం, ప్రభుత్వ పాలనాసామర్థ్యం స్వభావికమని (శౌర్యం, యుద్దే అపలయానం), వైశ్యులకు వ్యవసాయం, గోరక్షణ, వాణిజ్యం స్వభావమని, సేవ చేయడమే శూద్రుల స్వభావమని (పరిచర్యాత్మకం కర్మ శూద్రాస్యాపి స్వభావజం: భగవద్గీత అధ్యాయం 18 -44 వ శ్లోకం) చెబుతుంది.

అయితే, కుల ధర్మాలు, నియమాలు అనుల్లంఘనీయాలని అర్జునునితో చెబుతూ "కుల ధర్మాన్ని అతిక్రమించిన వ్యకి తప్పక నరకానికి పోతాడని (ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దనా! నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ: భగవద్గీత అధ్యాయం 1 -43 వ శ్లోకం )" హెచ్చరిస్తాడు. అంతేగాకుండా, "తన ధర్మం తప్పైనప్పటికీ దానినే తప్పక పాటించాలి. ఎందుకంటే, యితరుల ధర్మాన్ని ఆచరించడం భయానకం (స్వధర్మే నిధనం శ్రేయా, పరార్ధర్మో భయావహా : భగవద్గీత అధ్యాయం 3 -35 వ శ్లోకం)" అని చెబుతాడు.

పుట్టుకతోనే వ్యక్తి వర్ణాన్ని నిర్ధారించరాదని స్కంధ పురాణంలో (239 వ అధ్యాయంబీ 31-34 శ్లోకాలు) వివరణ ఇచ్చారు: "పుట్టుకవల్ల అందరూ శూద్రులే. తమ పనిని బట్టి బ్రాహ్మణులుగా మారతారు (జన్మనే జయతే శూద్ర, సంస్కారాత్ ద్విజ ఉచ్యతే, శాపానుగ్రహ సామర్థ్యం తథా క్రోధ ప్రసన్నతా)." అయితే, చాలామంది ఈ ఒక్క ముక్కనే చుబుతూ వర్ణాశ్రమ ధర్మాన్ని ఆకాశానికి ఎత్తుతారు. అసలు కథ 32 వ శ్లోకం నుండి ప్రారంభమవుతుంది! జంధ్యం వేసుకున్న తరువాత మాత్రమే బ్రాహ్మణుడు శూద్రుని స్థాయి నుండి బ్రాహ్మణుడిగా పునర్జన్మ ఎత్తుతాడనీ(ద్విజుడు అంటే రెండు సార్లు పుట్టినవాడు), ఈ ఉపనయన కార్యంవల్ల ముల్లోకాలలో అతనిని మించినవాడు ఉండడని, అందరిలో అగ్ర స్థానాన్ని, ఇతరులపై ఆగ్రహానుగ్రహాలు చూపించి శపించే స్థాయికి చేరతాడని పురాణం చెబుతుంది.

బ్రహ్మ మనుషులను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలుగా పుట్టించాడని భృగు మహర్షి మహాభారతంలోని శాంతి పర్వంలో బోధిస్తే భరద్వాజ మహర్షి అతన్ని ఇలా ప్రశ్నిస్తాడు "మనుషులందరికి కామక్రోధాలు, భయాందోళనలు, ఆశానిరాశలు, ఆకలిదప్పులు, శ్రమ సమానమైనపుడు వారిని వర్ణాలుగా విభజించడం ఏం న్యాయం? ప్రతి మనిషి శరీరంలో రక్తమాంసాలు, చెమట, మలవిసర్జన, కఫము ఒకేవిధంగా ఉన్నపుడు వారి శరీర వర్ణాన్ని బట్టి వారి వర్ణాన్ని ఎలా నిర్ణయిస్తారని" నిలదీస్తాడు(కామక్రోధ, భయంలోభః, శోకశ్చిన్తా క్షుధా శ్రమః, సర్వేషాం న ప్రభావతి, కస్మాద్ వర్ణే విభిధ్యతే: మహాభారతం శాంతి పర్వం 188.7 మరియు 188.8 శ్లోకాలు).

(ఇంకావుంది)



వ్యాసకర్త

- ఆనందేశి నాగ రాజు

## జనరల్ఇన్సూరెన్స్లో 7 సాధారణ

# అపోహలను తొలగించడం

వ్యక్తులు మరియు వ్యాపారాలకు ఆర్థిక రక్షణ మరియు మనశ్శాంతిని అందించే జనరల్ ఇన్సూరెన్స్కు అపారమైన ప్రాముఖ్యత ఉంది. ఇదియాక్సిడెంట్ల నుండి ఆస్తినష్టం వరకు, వాహన నష్టం ఖర్చుల నుండి ఆరోగ్య సంరక్షణ ఖర్చుల వరకు, మరియు చట్టపరమైన బాధ్యతల నుండి సైబర్నేరాలవలన కలిగేనష్టం వరకు అనేకర కాలరిస్కులు మరియు ఊహించని సంఘటనల కోసం కవరేజ్ అందిస్తుంది. దీనికినిరాకరించలేని ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, కొన్నిఅపోహలు మరియు భ్రమల కారణంగా ఇన్సూరెన్స్పాలసీ కొనుగోలును విస్మరిస్తున్నారు. ఈ ఆర్టికల్జనరల్ ఇన్సూరెన్సురించి కొన్నిసాధారణ అపోహలను తొలగిస్తుంది మరియు మీఆర్థికరక్షణ గురించి తెలివైన నిర్ణయాలు తీసుకోవ డానికి అవసంమైన ఖచ్చితమైన సమాచా రాన్ని మీకుఅందిస్తుంది.

**అపోహ 1:** "నేనుయుక్తవయస్సులో ఉన్నాను మరియు ఆరోగ్యంగాఉన్నాను. నాకు ఇన్సూరెన్స్ అవసరం లేదు." జీవితం అనిశ్చితం అనే కఠినమైనవాస్తవాన్ని ఈ అపోహపరిగణించదు. యువకులకు అయినా లేదా ముసలి వాళ్లకు అయినా యాక్సిడెంట్లు మరియు అనారోగ్యం ఎప్పుడైనా సంభవించవచ్చు మరియు మానసికమైన ఆర్థికపరమైన ఇబ్బందులను కలిగించవచ్చు.

ఇన్సూరెన్స్అనేకఒకప్రాథమికభద్రతచర్య, ఇది ఊహించని ఖర్చుల నుండి మీకు రక్షణ కలిపిస్తుంది మరియు ఆర్థికసౌలభ్యాన్ని అందిస్తుంది.

**అసలునిజం ఇది:** యుక్తవయస్సులో ప్రారంభిస్తే ఎక్కువలాభం చేకూరుతుంది.

**-తక్కువప్రీమియంలనుచెల్లించండి:** ఇన్సూరెన్సురమీ యవ్వనం మరియు మంచిఆరోగ్యంతో నేరుగా ముడిపడి ఉంటుంది.

**-దీర్ఘకాలికరక్షణ:** యుక్తవయస్సులో తీసుకునే కవరేజ్మీ జీవితం అంతటాస్థిరమైన రక్షణను అందిస్తుంది, భవిష్యత్తులో జరిగేమార్పుల కారణంగా మీఅర్హత లేదా ప్రీమియంల పైపడే ప్రభావం నుండి మీకు రక్షణను అందిస్తుంది. కాబట్టిఇన్సూరెన్సు ఒకభారంగా భావించకండి ఇదిమీభవిష్యత్తు కోసం మీరు చేయగల తెలివైన పెట్టుబడులలో ఒకటి.

**అపోహ 2:** "ఇన్సూరెన్స్పాలాఖరీదైన నేను ఆ ఖర్చును భరించలేను." తగినంత ఇన్సూరెన్స్లేకపోవడం వలన అయ్యే ఖర్చు ఒకఇన్సూరెన్స్కోసం చెల్లించే ఖర్చుకంటే చాలా ఎక్కువగా ఉంటుంది. ఒకయాక్సిడెంట్, ఒక అనారోగ్యం వలన అయ్యేమెడి కల్బిల్లుల వలన మీరుచేసిన "పొదుపు" మాయంఅయిపోతుంది. మీరు ఆ పరిస్థితిని ఎదుర్కొంటారా లేదా మంచి ఇన్సూరెన్స్కొం టారా? ఇన్సూరెన్స ఖరీదైనది కాదు, కానీ అమూల్య మైనది.తగిన ఇన్సూరెన్స్కొనుగోలు




చేయ డానికి మీరుచాలా డబ్బు ఖర్చుపెట్టవలసిన అవసరం లేదు. ప్రతి బడ్జెట్కోసం ఒకకవరేజ్ప్లాన్ఉంది. మీపరి శోధనను మీరు చేయాలి మరియు యుక్త వయస్సులోనే ప్రారంభించాలి. ప్రత్యామ్నాయాలను అన్వేషించండి, కోట్లనుఅంచనా వేయండి మరియు మీఇన్సూరెన్సులహా దారున్ని సంప్రదించడానికిసంకోచించకండి. గుర్తుంచు కోండి, నేడుమీరు చేసే చిన్న పనివలన భవిష్యత్తులో భారీగా ఆదాచేయగలుగుతారు.

**అపోహ 3:** "నా యజమాని అందించిన ఇన్సూరెన్సురి పోతుంది నాకు అదనపుకవరేజ్ అవసరంలేదు." మీ యజమాని యొక్క ఇన్సూరెన్సై మాత్రమే ఆధారపడటం ప్రాథమిక కవరేజీని అందించవచ్చు, కానీ దాని పరిమితుల నుగుర్తించడం అవసరం. మీఇన్సూ రెన్సుకు అదనపు కవరేజ్జోడించడం వలన ఒకసమగ్రమైన ప్లాన్లభిస్తుంది. యజమానిద్వారా అందించబడే ఇన్సూరెన్స్ అన్ని సందర్భాలను కవర్చేయక పోవచ్చు మరియు సరిపోకపోవచ్చు, ఇది మీ ఆర్థిక భద్రతాకవచంలో లోపాలకుకారణంఅవ్వచ్చు. అదనపు కవరేజీనిపొం దడం వలన మరింతబలమైన మరియువ్యక్తిగతీకరిం చిన పరిష్కారాన్నిఅందుకోవచ్చు, యజమాని అందించే ప్రాథమిక ప్లాన్కంటే ఇది ఎక్కువ భద్రతను అందిస్తుంది మరియు మీఆర్థికశ్రేయస్సునుకాపాడుతుంది.

**అపోహ 4:** "అద్దెఅపార్ట్మెంట్లోఉండటంవలనహోమ్ ఇన్సూరెన్సుకొనుగోలుచేయవలసినఅవసరంనాకులేదు." అద్దెకు ఇవ్వబడిన ప్రదేశాలకుహోమ్ఇన్సూరెన్స్ అవసరంలేదనిఒకసాధారణఅపోహఉంది. అయితే, హోమ్ ఇన్సూరెన్స్ అనేది నిర్మాణాన్ని సురక్షితం చేయడమే కాకుండావస్తువులకుకూడారక్షణను అందిస్తుందని అర్థంచేసుకోవడంఅవసరం. అంటేఅద్దెదారులు హోమ్ ఇన్సూరెన్స్తో రావస్తువు లకవరేజ్నుండి ప్రయోజనంపొందవచ్చు.

**అపోహ 5:** నేనుసాంకేతికపరిజ్ఞానంగలవ్యక్తిని సాధారణ వ్యక్తులు సైబర్నేరాల బారినపడే అవకాశం తక్కువ ఉన్నకారణం గా నాకు సైబర్ ఇన్సూరెన్స్ అవసరంలేదు. సాంకేతికపరిజ్ఞానం కలిగి ఉండడం ముఖ్యం, అయితే సాధారణ వ్యక్తులుసైబర్నేరాల బారినపడరు అనే అపోహను తొలగించడం కూడాముఖ్యం. ఊహించని డిజిటల్ప్రమాదాలనుం డిసైబర్ ఇన్సూరెన్స్ ఒకక్రియాశీలకం అయిన రక్షణనుఅందిస్తుంది. ఇదిసైబర్-దాడులు మరియుడేటాఉల్లంఘనలవలన ఏర్పడేప్రతికూల ఆర్థికప్రభావాన్ని తగ్గించడానికి సహాయ పడుతుంది. దేశంలో 750 మిలియన్లకుపైగా ఇంటర్నెట్వి నియోగదారులతో, డిజిటల్గా కనెక్ట్చేయబడిన నేటిప్రపంచంలో సైబర్ ఇన్సూరెన్స్ అవసరం.

**అపోహ 6:** "ఒకక్లెయిమ్ను ఫైల్చేయడంలో అనేకఇబ్బందులు ఉంటాయి." నేటికాలంలో డిజిటైజేషన్వలన ఒకక్లెయిమ్నుఫైల్చే సేప్రక్రియ పూర్తిగామారిపోయింది, ఇదిఇప్పుడుచాలాసులభంగాఉంది. స్ట్రీమ్లైన్చే యబడిన డిజిటల్ప్లాట్ఫా మ్లుక్లెయిమ్ప్రక్రియనుగణ నీయంగా సులభతరం చేసాయి మరియువేగవంతంచేసాయి. డిజిటల్యుగంలో పారదర్శకత మరియుసమర్థత అనేవి ప్రమాణాలుగామారాయి, ఇవిపా లసీదారులకుసులువైనమరియు మరింతవిశ్వస నీయమైన అనుభవాన్ని అందిస్తాయి.

**అపోహ 7:** "ఇన్సూరెన్సురించి అన్ని విషయాలను నేను అర్థం చేసుకున్నాను. .నాకునిపుణుల సహాయం అవసరంలేదు." ఇన్సూరెన్సురించి మంచి అవగాహన కలిగి ఉన్నప్పటికీ, నిపుణుల సలహాను తక్కువ అంచనా వేయడం వలన మీరు అవకాశాలను కోల్పోవచ్చు. ఇన్సూరెన్స్అడ్వైజర్లుగొప్పజ్ఞానం, అనుభ వంమరియు నైపుణ్యం కలిగి ఉంటారు, వారువ్యక్తిగతీ కరించిన మార్గనిర్దేశం అందిస్తారు అందిస్తారు. వారుతమనైపుణ్యంతో పాలసీగురించి వివరించడమే కాక, పరిశ్రమట్రెండ్లు, కవరేజ్లో సూక్ష్మభే దాలు, మరియుసం భావ్యరిస్కుల గురించికూ డాతెలియజేస్తారు. ఒకఇన్సూరెన్స్నిపుణుని తోచర్చించడం వలనమీరు వివేకంతో కూడిన నిర్ణయాలుతీసుకోగలుగుతారు, క్లిష్టమైనపాలసీల గురించి తెలుసుకోగలుగుతారు, మరియు తగిన కవరేజ్పొందగలుగుతారు. ముగింపు జనరల్ ఇన్సూ రెన్సురించి ఈ సాధారణ అపోహలను దూరం చేయడం వలన మీరు కొనుగోలుచేస్తున్నఉత్పత్తి గురించి మెరుగ్గా అర్థంచేసుకోవడానికి, మీఆర్థికశ్రేయస్సు మరియు రక్షణ కోసంతెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి మీకుసహాయపడుతుంది.

**- బజాజ్ అలియంం జనరల్ ఇన్సూరెన్స్, రిటైల్సేల్స్**
**- చీఫ్డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, శ్రీఆదిత్యశర్మ**

# మహిళల కోసంహెల్త్ ఇన్సూరెన్స్

## - ప్రయోజనాలు మరియు కవరేజీల కోసం ఒక సమగ్ర గైడ్




మహిళలు తమ కుటుంబ శ్రేయస్సు మరియు కెరీర్లక్ష్యాలు రెండింటి నీచురుకుగానిర్వహిం చడంద్వారా బహుముఖపాత్రలనుపోషిస్తారు. అయితే, మీఆరోగ్యం పట్ల శ్రద్ధమరియుహెల్త్ ఇన్సూరెన్సు కలిగిఉండటం అనేది మీశ్రేయస్సుకోసం ఒకభద్రతాకవచంలాంటిది. ఒకహెల్త్ ఇన్సూరెన్స్పాలసీనుతీసుకోవడంద్వారా, మీరు మీవృత్తి పరమైన మరియు వ్యక్తిగతలక్ష్యాలను ఎలాంటి ఇబ్బందులులేకుండాస్వేచ్ఛగాకొనసాగించవచ్చు, అదేసమయం లో అదిమీ ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి మరియు వైద్యఖర్చుల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి మీకు సమగ్ర పరిష్కారాన్ని అందించగలదు.

**హెల్త్ఇన్సూరెన్స్పాన్నుకొనుగోలుచేయడం వలన కలిగే ప్రయోజనాలు:**

-ప్రీమియంహెల్త్కేర్యాక్సెస్ - ఈ ఇన్సూరెన్సుమహిళలకు సమగ్రహాస్పిటలైజేషన్కవరేజ్ద్వారావైద్యసదుపాయాలను యాక్సెస్చేయడానికిఅనుమతిస్తుంది. మహిళలు త్వరగానెట్వర్క్ ఆసుపత్రులనుండిచికిత్సపొందవచ్చు. అదనంగా, ఖర్చులు అనుకున్నదానికంటే ఎక్కువ అయితే, వారి వైద్యచికిత్సల కురీయిం బర్స్మెంట్కూడా అందుబాటులో ఉంటుంది. -మెటర్నిటీకవర్- భవిష్యత్తులోతల్లిగా మారాలని అనుకుంటున్నప్రతిమహిళకు ఈ కవర్ అవసరం. ఈ ప్లాన్ప్రెగ్నెన్సీ సమయంలో ఆమె ఒత్తిడిని తగ్గించడం ద్వారా మరియు అవసరమైన అన్ని ఖర్చులను చెల్లించడం ద్వారా ఆమెకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ప్లాన్డెలివరీ, హాస్పిటలైజేషన్, ప్రసవానంతర సంరక్షణ, వైద్యపరీక్షలు, మందులు మరియు నవజాత శిశువు ఖర్చులనుకవర్చేస్తుంది.

-మనశ్శాంతి - హెల్త్ఇన్సూరెన్సు కలిగి ఉండటం వలన కలిగేముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి ఏంటంటే ఊహించనివైద్య అత్యవసర పరిస్థితులలో ఇదిమనశ్శాంతిని అందిస్తుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో, వైద్య ఖర్చులుప్రతి రోజూపెరుగు తున్నాయి. అయితే, హెల్త్ ఇన్సూరెన్సుకలిగిఉండటంఅనేది ఊహించని ఖర్చుల వలన మీకు ఆందోళన ఏర్పడదు.

- క్రిటికల్ఇల్నెస్కవరేజ్- తీవ్రమైనలేదా ఆందోళనకరమైన అనారోగ్యాలు కలిగిన సందర్భంలో కూడా హెల్త్ ఇన్సూరెన్స్పాన్లు ఆర్థికరక్షణను అందిస్తాయి.

కార్డియో వాస్కులర్వ్యాధులు, రొమ్ముక్యాన్సర్, గుండెజబ్బులుమరియు అనీమియాతో సహావివిధ ఆరోగ్యసమస్యలతో మహిళలు తరచుగా బాధపడుతున్నారు, వీటి కోసంసంబంధితచికిత్స ఖర్చులు గణనీయంగా ఉండవచ్చు. అయితే, ఈ కవరేజీతో, మహిళలు ఈ ఖర్చులనుండిత మనుతాము రక్షించుకోవచ్చు, సరైన చికిత్సను పొందవచ్చు మరియు వారిశ్రేయస్సును కాపాడుకోవచ్చు.

- పర్సనల్యాక్సిడెంట్కవర్:యాక్సిడెం టల్కవర్ అనేదిహెల్త్ ఇన్సూరెన్స్తోవచ్చేఅదనపుప్రయోజనం. జీవితంలో అనిశ్చితపరిస్థితులకారణంగా, మీరు మరణించడం వంటిఏవైనాదురదృష్టకరసంఘటనలు జరిగితేపర్సనల్యాక్సిడెంట్కవరేజ్మీ కుటుంబానికి మద్దతు ఇస్తుంది. ఈ కవరేజ్మీకుటుంబానికి మీరుకోరుకునే ఆర్థికభద్రతను అందిస్తుంది, ఊహించనిగాయాలు, వైకల్యాలులేదా ప్రాణాంతకప్రమాదాలనుండి ఇదిరక్షణకల్పిస్తుంది. పర్సనల్యాక్సిడెంట్ ఇన్సూరెన్స్పాలసీ అనేది మీకు శాశ్వతవైకల్యం సంభవించినప్పుడు ఆదాయనష్టాన్ని ఎదుర్కోవడంలో మీకుమద్దతునిస్తుంది, ఇక్కడమీరు ఆదాయానికిప్రత్యామ్నాయంగాఉపయోగించగల పెద్దమొత్తాన్ని అందుకుంటారు. మహిళలందరూతమ ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇవ్వడానికి, తమశ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలుచే యించుకోవ డానికి ఇదిసరైన సమయం. హెల్త్ఇన్సూరెన్సు కొనుగోలుచేయడం అనేదిమహిళలను రక్షించేమరియుఊహించనిసవాళ్ళు ఎదురైనసమయంలో వారికుటుంబాల కుమద్దతుఇచ్చే ఆర్థికభద్రత కోసం చేసేఒకపెట్టుబడి.

**-వ్యాసకర్త శ్రీభాస్కర్నేరుర్కర్, హెడ్**
**- హెల్త్అడ్మినిస్ట్రేషన్టీమ్,**
**బజాజ్ అలియంం జ్జనరల్ ఇన్సూరెన్స్**

# యాదగిరిగుట్ట దేవస్థానంలో సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆలయ ఈవో భాస్కరరావు...



యాదగిరిగుట్ట, ఏప్రిల్, 26 ( ప్రజా కలం )

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆలయ ఈవో భాస్కరరావు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఆలయ పరిసరాల్లో తిరుగుతూ భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుని భక్తుల సౌకర్యాలు మెరుగు పరిచే దిశగా చర్యలలో భాగంగా భక్తులకు అందుబాటులో సమాచార కేంద్రాన్ని ప్రారంభించి భక్తుల మన్ననలు పొందుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు వేస్తూ మరెన్నో సదుపాయాల కల్పనకు రూపకల్పన ఆలయ ఈవో భాస్కరరావు చేస్తున్నారు. ఈ క్రమంలో సమాచార కేంద్రంలో భక్తులకు కావలసిన సమాచారాన్ని అందించేలా కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

# సైదాపురం, మల్లాపురంలో బిజెపి ఇంటింటి ప్రచారం



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 ( ప్రజా కలం )

భారతీయ జనతా పార్టీ శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో122,123,124 బూత్ లలో మరియు సైదాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్ర 0 నిర్వహించారు. అభ్యర్థి డాక్టర్ బూర నర్స గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో అత్యున్నత స్థానానికి ఎదుగుతుందని పథకాల గురించి వివరించి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి కాదూరి అక్షయ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వీరస్వామి గిరిజన మోర్చా నాయకులు బానోత్ నరేందర్ నాయక్ జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి, కళ్లెం శ్రీనివాస్ గౌడ్, భువనగిరి శ్యామ్, అరె పోశెట్టి, మండల ఉపాధ్యక్షులు అంకం ఉపేందర్, మనోహర్ కటకం మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్ కుమార్ కర్రె శ్రీకాంత్ శారాజి లక్ష్మయ్య, కుండే నరసింలు వెంకట నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కంకల సిద్ధులు బూత్ అధ్యక్షులు కర్రె మహేష్ కంకల మధు గుజ్జుల శేఖర్ రెడ్డి చిన్నోళ్ల బీరు మల్లయ్య గోపగాని ప్రసాద్ శ్రీకాంత్ మాధవరెడ్డి రమేష్ కొత్తపల్లి నవీన్ , కాటూరి ప్రమోద్ పసుల మహేష్ మండల యువ మోర్చా అధ్యక్షులు గుండ్లపల్లి మధు మరియు ముఖ్య నాయకులు సైదాపురం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దిపేట నుండి కొమురవెల్లి రాజపేట మీదుగా జేబీఎస్ కు బస్సు ప్రారంభం

## సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట ఆర్టీసీ అధికారుల విజ్ఞప్తి.......

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 26 ( ప్రజా కలం)

సిద్దిపేట నుండి కొమురవెల్లి, రాజాపేట మీదుగా ఈసీఐఎల్, జేబీఎస్ వరకు సిద్దిపేట డిపో ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్నట్లు ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. శుక్రవారం సిద్దిపేట డిపో నుండి ఉదయం 5: 30 గంటలకు బస్సు ప్రారంభమైన సందర్భంగా మాట్లాడారు. సిద్దిపేట నుండి ఉదయం 5:30 బయలుదేరి వివిధ గ్రామాల కొమురవెల్లి,రాం సాగర్, నాగపూరి, రాజాపేట, తుర్కపల్లి మీదుగా కుషాయిగూడ, ఈసీఐఎల్, తార్నాక, సికింద్రాబాద్ స్టేషన్ జేబీఎస్ కు ఉదయం 10:00 చేరుకుంటుందని వివరించారు.

తిరిగి సాయంత్రం 3 గంటలకు జేబీఎస్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ స్టేషన్, తార్నాక, ఈసీఐఎల్, కుషాయిగూడ, బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, సింగారం, నాగపురి, రాం సాగర్, కొమురవెల్లి, సిద్దిపేటకు రాత్రి 7:30 వరకు చేరుకుంటుందన్నారు. దయచేసి ప్రయాణికులు ఈ సమయపాలన గమనించి సమీప బస్ స్టాప్ లో వేచి ఉండవలసిందిగా కోరారు . ఇట్టి నూతన బస్ సర్వీస్ సిద్దిపేట్ డిపో అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించగలరని మనవి చేశారు.

# సునీత మహేందర్ రెడ్డి కి అనూహ్య స్పందన

## - శేరి సతీష్ రెడ్డి


## -కె పి హెచ్ బిలో కాంగ్రెస్ కు నీరాజనం



కూకట్ పల్లి, ఏప్రిల్ 26, ప్రజా కలం ప్రతినిధి:

పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరున్న కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి విశేష స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లువిరుస్తుంది. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల హామీతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్నారని, ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జస్వంత్ రావు ( దేశాలు), ప్రవీణ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, భీమ్రావు, మారుతి, వాణి, సుజాత, నిర్మల, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ సంస్థాపకులు శ్రీదేవి ప్రసాద్ కు 31వ యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు



Shri Bandaru Dattatreya Ji
Hon'ble Governor of Haryana



Late Sri Yudhvirji



Mrs. Sridevi Prasad
Founder - Shankar Foundation

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రత్యేక అవసరాలు ఉన్న వారి జీవితాలకు సాధికారత కల్పించడంతో పాటు వారికి నాణ్యమైన పునరావాస సేవలు అందించడం కోసం నిబద్ధతతో నిర్విరామంగా చేస్తున్న కృషికి గుర్తింపుగా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీదేవి ప్రసాద్ కు యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ను అందజేస్తున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏప్రిల్ 30వ తేదీ మంగళ వారం సాయంత్రం 4.30 గంటలకు కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియం, హైదరాబాద్ లో ఈ అవార్డును అందజేయనున్నారు. ఈ అవార్డుతో పాటు లక్ష రూపాయల నగదు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని కూడా ప్రదానం చేయనున్నారు. సాంప్రదాయ ఉమ్మడి కుటుంబంలో పుట్టి - పెరిగిన శ్రీదేవి ప్రసాద్ చిన్నప్పటి నుంచి పోరాట యోధురాలు. చిన్న వయసు నుంచి ఆమె బాలిక విద్య మరియు స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వని ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడారు. ఆమె 20 సంవత్సరాల వయస్సులో సహాయ ఉపాధ్యాయు రాలుగా పని చేస్తున్న సమయంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఒక విద్యార్థిని తొలిసారి కలవడం జరిగింది. ఆ తరువాత ఆమెలో ఈ విధమైన పిల్లల పురోభివృద్ధికి మరింతగా ఉపయోగపడేందుకు అవసరమైన కోర్సులు చేయాలన్న తపన మొదలైంది.శ్రీదేవి సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు స్వీకార్ అకాడమీ (గతంలో హైదరాబాద్ స్పెషల్ స్కూల్)లో శిక్షణ తీసుకున్నారు. దాదాపు 10 సంవత్సరాల పాటు ఆమె ఉపాధ్యాయురాలిగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల పునరావాసం కార్యక్రమాలతో మమేకమయ్యారు. కాగా, 2000వ సంవత్సరంలో శ్రీదేవి తన జీవితాన్ని ప్రత్యేక అవసరాలు ఉన్న వారి సేవ కోసం అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న వారికి బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు నాణ్యమైన పునరావాస సేవలు అందిచడం కోసం ఆమె శంకర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆమె తన కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల ఆర్థిక సహాయం మరియు వారి మద్దతుతో నలుగురు పిల్లలతో శంకర్ ఫౌండేషన్ ను ప్రారంభించారు. గత 24 సంవత్సరాలలో ఆమె దాదాపు 1,200 మందికి పైగా పిల్లలు మరియు పెద్దలకు అవసరమైన చికిత్స, అంద చేయడంతో పాటు విద్య, వృత్తి విద్య మరియు పరివర్తనా శిక్షణ అందించి వారిని తమ కాళ్ళపై తాము నిలబడేలా తయారు చేశారు.

కాగా, మూడు విభిన్న కార్యక్రమాల ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న వారి వికాసం కోసం ఆమె పని చేస్తున్నారు. దీనిలో మొదటిది శ్రద్ధ-సబూరి కేంద్రం. ఇక్కడ విద్య ను అందిస్తున్నారు. అలాగే రెండోదైన సమర్థ్-సాకార్ కేంద్రం ద్వారా 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల పెద్దలకు ఉపాధిని కల్పిస్తున్నారు. ఇక మూడోది సన్నిధి- స్వాంతన కేంద్రం. ఇక్కడ ప్రత్యేక అవసరాలు ఉన్న వారు తమ జీవితాన్ని ఎవరిపైనా ఆధార పడకుండా జీవించేందుకు అవసరమైన శిక్షణను అందిస్తున్నారు.

ఇక్కడ వృద్ధాప్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ మూడు కార్యక్రమాల మద్దతుతో వెల్స్ ఫార్గో బ్యాంక్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ మరియు ఏల్ టీ ఐ మైండ్‌ట్రీ వంటి ప్రముఖ కంపెనీలతో అనేకమంది ఉపాధి పొందారు. మరికొందరు సేంద్రీయ ఉత్పత్తులు, సబ్బులు తయారీ తదితర పనులు చేసుకుంటూ గౌరవప్రదమైన జీవనం సాగిస్తున్నారు. శ్రీదేవి సేవా కార్యక్రమాలకు దేశవిదేశాలలో పలు ప్రశంసలు లభించాయి. మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం నుంచి శంకర్ ఫౌండేషన్ ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. 2017లో శ్రీలంక ప్రభుత్వం శ్రీదేవిని మరియు 65 మంది విద్యార్థులను కొలంబోలో ఒక సహకార సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది.బ్రిటీష్ కౌన్సిల్ యొక్క కనెక్టింగ్ క్లాస్‌రూమ్స్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక అవసరాల కోసం పాఠ్యాంశాలను స్క్రిప్ట్ చేయడానికి శ్రీదేవి ఆహ్వానించారు. అలాగే చిన్న పిల్లలను ప్రధాన స్రవంతి విద్యకు సిద్ధం చేయడానికి సెన్సరీ మోటార్ మరియు రెమిడియల్ ట్రైనింగ్‌ను అభివృద్ధి చేయడానికి యూ.కె. లోని నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో కలిసి ఆమె పనిచేశారు.

ఆమె ప్రస్తుతం నార్త్ కరోలినా హామిల్టన్ కళాశాల వారి వన్ వరల్డ్ - వన్ కరికులం అభివృద్ధిలో భాగస్వామిగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశంలో ఆమె ప్రభుత్వ రంగాలలో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి సర్వశిక్షా అభియాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనిచేశారు.

ఈ సందర్భంగా, యుద్ధవీర్ ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీమతి శ్రీదేవి ప్రసాద్‌ను ఈ అవార్డుతో సత్కరించడం తమకు గర్వకారణమని చెబుతూ, భవిష్యత్తులో ఆమె మరింత మందికి స్ఫూర్తినిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, ప్రజలను యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా యుద్ధవీర్ ఫౌండేషన్ ట్రస్టీలు కోరారు.

# మల్కాజ్గిరి పై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కాయం- డిప్యూటీ మేయర్ కుర్ర.

## -9,10 డివిజన్లో జోరుగా ఇంటింటి ప్రచారం...

## -ఆరు గ్యారెంటీల అమలు ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుంది - తుంగతుర్తి రవి.




మేడిపల్లి ఏప్రిల్ 26 పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 9వ డివిజన్, 10 వ డివిజన్ లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కుర్ర శివ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ప్రకటించి వాటిని అమలుపరచడం అందుకే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మిగతా పథకాలు కూడా అమలు రంగం సిద్ధమైందని ఆయన తెలిపారు. ఈరోజు 9,10 డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నాము. అని కుర్ర శివకుమార్ తెలిపారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోట అయిన మేడిపల్లి మండలం గత ఎన్నికల్లో కూడా అత్యధిక ఓట్లు పడడం విశేషం రెండు డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నాము అందరు కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ తో సహా అందరం పాల్గొని ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయానికి తోడ్పడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా దయాకర్ రెడ్డి, ప్రభాకర్ కార్పొరేటర్లు బచ్చ రాజ, అమర్ సింగ్, భీమి రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదుగుల చంద్ర రెడ్డి,పప్పుల అంజి రెడ్డి, అల్వాల్ దేవేందర్ గౌడ్,వీరమల్ల సత్యనారాయణ, కవిడే కుమార్,భాస్కర్, నాదం, జంగా చారి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే ఊరుకోను హెచ్చరించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి.




బాలానగర్ ఏప్రిల్ 26 కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించభోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కూకట్పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా హరివర్ధన్ మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టు పెట్టొద్దు అన్నారు.

ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో పట్నం సునీత ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారుఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోవాలని విభేదాలను విడిచిపెట్టాలని సూచించారు.

కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందర్నీ కలుపు కొని వెళ్లాలన్నారు ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు.

పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పీకాక్ పై పరిమళించిన యువ రాణి!

మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ ఫ్యాషన్ ఎంపికల్లో తానో బ్రాండ్ బ్యూటీ. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ అప్పీరియన్స్ తో అలరించడం అమ్మడి ప్రత్యేకత. మోడలింగ్ లో ఆరితేరిన బ్యూటీ కావడంతో నలుగురిలో మరింత స్పెషల్ గా ఫోకస్ అవుతుంటుంది. తాజాగా ప్రఖ్యాత పీకాక్ మ్యాగజైన్ కవర్ పై అమ్మడి మెరుపులతో ఫిదా చేస్తుంది. వైట్ కలర్ లెహంగా దుస్తుల్లో యువరాణిలో ముస్తాబైన విధానం మంత్రముగ్ధుల్ని చేస్తుంది. మానుషీ అందాన్ని ఎంబ్రాయిడరీ డిజైన్ మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. మెడలో డైమండ్ జ్యూలరీ..నుదిటిన డిజైనర్ పాపిడి బొట్టు తో మరింత ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. మరో పిక్ లో గులాబీ రంగులో పరిమళించడం అంతకు మించి వావ్ అనిపిస్తుంది. డ్రెస్ డిజైన్ ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది అమ్మడిని సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది. అద్భుతమైన ఉపకరణాల తో మానుషీ అందం రెట్టింపు అయింది. నిజమెంత నెక్లెస్‌లు, మిరుమిట్లు గొలిపే చెవిపోగులు, బ్యాంగిల్స్.. ప్రతీది ఎంతో అదంగా ప్రోజెక్ట్ చేస్తున్నాయి. మ్యాకప్ మరింత షైనింగ్ ని తీసుకొచ్చింది. డార్క్ పింక్ ఐలైనర్‌తో జత చేసిన బోల్డ్, డార్క్ రెడ్ లిప్‌స్టిక్ నేచురల్ బ్యూటీని హైలైట్ చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. మానుషీ అభిమానులు తనివి తీరా అందాన్ని చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక మానుషీ కెరీర్ సంగతి చూస్తే! ఏ ముహూర్తాన లాంచ్ అయిందో గానీ అనీ పరాజయాలే ఎదురవుతున్నాయి. డెబ్యూ 'సామ్రాట్ పృధ్వీరాజ్' ఆశించిన ఫలితా న్నివ్వలేదు. అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశనమే మిగిల్చింది. టాలీవుడ్ వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' అదే వరుసలో నిలిచింది. ఇటీవల విడుదలైన 'బడే మియాన్ చోటే మియాన్' డిజాస్టర్ నే నమోదు చేసింది. ప్రస్తుతం ఆమె పైప్‌లైన్‌లో ఒకే ఒక చిత్రం ఉంది. జాన్ అబ్రహంతో ' టెహ్రాన్' అనే సినిమాలో నటిస్తోంది. ఈసినిమాతో హిట్ అందుకోవాల్సిన అవసరం ఏర్పడింది.



## ఉల్లి పొరలాంటి వైట్ లో సుహానా వేడి!

బాలీవుడ్ స్టార్ కిడ్ సుహానాఖాన్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. వీకెండ్ పార్టీల్లో అమ్మడు పబ్ ల్లో ఏ రేంజ్ లో వైరల్ అవుతుందో తెలిసిందే. చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రకారులో వేడి పుట్టిస్తుంటుంది. 'ది అర్చీస్' కంటే ముందే సుహానా ఆ రకమైన ఫోజులతో బోలెడంత ఫ్యాన్ బేస్ సంపాదించింది. తాజాగా అమ్మడు మరోసారి చిచ్చర పిడుగులా చెలరేగింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు రంగు ఉల్లిపోర లాంటి దుస్తుల్లో కాక పుట్టించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. గట్టి సపోర్ట్ తోనే రాబోతోంది! న్యూ ఫోటో షూట్ లో భాగంగా ఇలా నెట్టింట చర్చకొచ్చింది. మత్తెక్కించే చూపులతో సుహానా లాక్ చేసేస్తోంది. అమ్మడు ఎంపిక చేసుకున్న భంగిమ అంతే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సుహానా అభిమానులు ఘాటు ఫోజుకి ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో కామెంట్లు గుప్పించి అభిమానం కురిపిస్తున్నారు. ఇక సుహానాఖాన్ కి స్టార్ హీరోయిన్ చేయాలని డాడ్ షారుక్ ఖాన్ పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నారు.'కింగ్' అనే సినిమాతో లాంచ్ అవుతుంది. సుజోయ్ ఘోష్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షారుక్ ఖాన్ తన స్టార్ డమ్ ని సైతం పక్కనబెట్టి కుమార్తె కోసం పనిచేస్తున్నాడు. కుమార్తెకి గురువు పాత్ర పోషిస్తున్నాడు. ఆ రకంగా తండ్రీ కుమార్తెలిద్దరు తొలి సినిమాతోనే గురు శిష్యులవుతున్నారు. ఈ సినిమా బడ్జెట్ = 200 కోట్లకు పైగానే వెచ్చిస్తున్నట్లు బాలీవుడ్ లో మీడియాలో ప్రచారం సాగుతుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదని ది బెస్ట్ టీమ్ అంతా సినిమాకి పనిచేసేలా చూడాలని సుజోయ్ ఆదేశించాడు. ప్రస్తుతం షారుక్ ఖాన్ కుమార్తె ఎంట్రీ పనుల్లోనే బిజీగా ఉన్నారు. మరోవైపు సుహానాఖాన్ అవసరమైన ట్రైనింగ్ లు కూడా పూర్తి చేస్తుంది. ఇప్పటికే సుహానా ది అర్చీస్ తో తొలిసారి కెమారా ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇదే సిరీస్ తో చాలా మంది బాలీవుడ్ నేపథ్యమున్న స్టార్ కిడ్స్ పరిచమయ్యారు. దీంతో ఆసిరీస్ గుంపులో గోవింద అన్నట్లు హైలైట్ అయింది.

## పూజా బేబీ తగ్గదంతే..!

సౌత్ లో స్టార్డం ని ఎంజాయ్ చేస్తూ స్టార్స్ తో జత కడుతూ వచ్చిన పూజా హెగ్డే కెరీర్ సడెన్ గా డ్రాప్ అయిపోయింది. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ లోనే ఆమెను ఎవరు పట్టించుకోకపోవడం జీర్ణించుకోలేకపోతుంది పూజా బేబీ. గుంటూరు కారం నుంచి బయటకు రావడమే ఆమె చేసిన పెద్ద తప్పనుకునేలా పరిస్థితి ఏర్పడింది. అటు బాలీవుడ్ లో కూడా పూజా హెగ్డేకి పెద్దగా అవకాశాలు లేవు. ప్రస్తుతం అక్కడ షాహిద్ కపూర్ తో దేవా సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా పూర్తైతే అక్కడ ఖాళీ అయినట్టే. దేవా సినిమా కోసం కూడా పూజా హెగ్డే బాగా కష్టపడుతుందని టక్. ఇదిలా ఉంటే కొద్దిపాటి గ్యాప్ తర్వాత పూజా బేబీకి టాలీవుడ్ నుంచి పిలుపు వచ్చిందని చెబుతున్నారు. పాన్ ఇండియా సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం అమ్మడిని సంప్రదించారట. ఎన్.టి.ఆర్, కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న దేవర సినిమాలో ప్రత్యేక గీతం కోసం బుట్ట బొమ్మని తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారట. అయితే రాక రాక వచ్చిన ఛాన్స్ కదా పూజా ఏమైనా తగ్గుతుందేమో అనుకున్నారు కానీ అమ్మడు మాత్రం స్పెషల్ సాంగ్ చేస్తా కానీ అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వాల్సిందే అని అంటుందట. సినిమాకు 3 కోట్ల దాకా తీసుకునే పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ కోసం కూడా 2 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని టాక్. పూజా హెగ్డే సినిమాలు చేయకపోయినా సోషల్ మీడియా ఫోటోలతో అమ్మడిని తెలుగు ఆడియన్స్ ఫాలో అవుతున్నారు. తెలుగులో ఆమె క్రేజ్ కొనసాగుతూనే ఉన్న కారణంగా అమ్మడు అడిగిన 2 కోట్లు ఇచ్చేందుకు ఓకే అన్నారట. దేవర సినిమాలో స్పెషల్ సాంగ్ కూడా అదిరిపోతుందని అంటున్నారు. అనిరుద్ ఈ సాంగ్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నాడట. సో ఎన్.టి.ఆర్ తో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే. వీరిద్దరు కలిసి అరవింద సమేత సినిమాలో నటించారు. తారక్ తో స్పెషల్ సాంగ్ లో స్టెప్పులు వేయడం అంటే అది టఫ్ టాస్కే కానీ పూజా బేబీ ట్రై చేయాలని ఫిక్స్ అయ్యింది. దేవరతో మళ్లీ తెలుగులో కనిపించబోతున్న అమ్మడు ఇక మీదట ఇక్కడ ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేయాలని అనుకుంటుంది. ఈ క్రమంలోనే నాగ చైతన్య నెక్స్ట్ సినిమాలో పూజా హెగ్డే సెలెక్ట్ అయ్యిందని చెప్పుకుంటున్నారు. పూజా బేబీ తిరిగి తెలుగులో బిజీ అవ్వాలని ఆమె అభిమానులు కూడా కోరుతున్నారు.



ప్రజాకలం సినిమా






## పెళ్లి తర్వాత ఇస్పీడ్ గా ఆ హీరోయిన్!

బాలీవుడ్ నటి కియారా అద్వాణీ నటుడు సిద్దార్థ్ మల్హోత్రాని ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటికే సక్సెస్ లో దూసుకుపోతున్న అమ్మడికి వివాహం మరింత కలిసొచ్చింది. గత ఏడాది ఫిబ్రవరిలోనే వివాహం జరిగింది. ఆ తర్వాత అమ్మడు వరుసగా కొత్త ప్రాజెక్ట్ లకు సైన్ లు చేస్తూనే ఉంది. అప్పటికే కియారా చేతిలో పాన్ ఇండియా చిత్రం గేమ్ ఛేంజర్ సెట్స్ లో ఉంది. అందులో నటిస్తూనే మరోవైపు హిందీ సినిమాలు చేసింది. తాజాగా ఇటీవలే వార్ -2 లో కూడా ఎంపికైన సంగతి తెలిసిందే. ! ఇందులో అమ్మడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించనుంది. ఆయనతో పాటు కలిసి యాక్షన్ సన్నివేశాలు చేస్తుంది. అలా ఆర్ఆర్ఆం తర్వాత ఇద్దరు స్టార్ హీరోలతో ఛాన్స్ అందుకున్న లక్కీ గాళ్ల్ కియారా మాత్రమే. ఈ విషయంలో అమ్మడు పెట్టి పుట్టిందనే చెప్పాలి. జాన్వీ కపూర్ కూడా ఇదే కోవలో కమిట్ అయి చరణ్..తారక్ తో సినిమాలు చేస్తోంది. తాజాగా కియారా సలార్ -2 లోనూ ఎంపికైందంటూ ప్రచారం సాగుతోంది. ఇందులో ప్రభాస్ కి జోడీగా కనిపించనుందని వినిపిస్తుంది. శ్రుతి హాసన్ పాత్ర తొలి భాగంలో పెద్దగా లేని నేపథ్యంలో ఆపాత్రకి ప్రాముఖ్యత ఉంటూనే..మరో మెయిన్ లీడ్ కి కియారాతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇవి గాక తెలుగులో మరో ఇద్దరు అగ్ర హీరోలతోనూ కాంబినేషన్ సెట్ అవుతున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తుంది. ఆ వివరాలు త్వరలోనే అధికారికంగా బయటకు రానున్నాయని సమాచారం. అలాగని బాలీవుడ్ ని లైట్ తీసుకోలేదు. అక్కడ ఛాన్స్ వచ్చినా నో అనకుండా సైన్ చేస్తుంది. వాస్తవానికి కియారా రెండేళ్ల క్రితం వరకూ వేగంగానే సినిమాలు చేసుకుంటూ వచ్చింది. గత ఏడాది ఒక్క సినిమాతోనే ప్రేక్షకుల ముందుకొచ్చింది. పెళ్లైన ఏడాది కావడంతో గ్యాప్ అనివార్యమవ్వడంతో తప్పలేదు. అయితే సిద్దార్ధ్ ని పెళ్లాడిన తర్వాత టాలీవుడ్ లో అందులోనూ ఇక్కడి స్టార్ హీరోలతో వరుసగా అవకాశాలు రావడం విశేషం. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పెళ్లి కాక ముందే వినయ విధేయ రామలో నటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోలేదు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ ఏప్రిల్ 27 ప్రజాకలం:మండల పరిధిలోని అరూరు గ్రామా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి,పిఎసిస్ చైర్మన్ చిట్టడి వెంకటరామిరెడ్డి తోపాటు దాదాపు 100 మందికి పైగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్థానని పార్లమెంటు ఎన్నికలలో కిరణ్ కుమార్ రెడీ గెలుపుకు పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో నూతి రమేష్, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,గరిసే రవి,కుంభం వెంకట్ పాపిరెడ్డి,బత్తిని లింగయ్య,చెరుకు శివయ్య, కాసుల వెంకన్న,పల్సం సతీష్, నరసింహ,గూడూరు శివశంత్ రెడ్డి,గూడూరు శ్రీధర్ రెడ్డి, మొదాల వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతి వివాహానికి అండగా నిలిచిన గ్రామస్తులు

అడ్డగూడూరు/ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పేదింటి యువతి వివాహానికి స్థానికులంతా బాసటగా నిలిచారు , లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన సమత తల్లిదండ్రులు దామెర్ల లక్ష్మయ్య సైదమ్మ అనారోగ్యంతో ఇద్దరు మరణించారు. వారి అమ్మాయి వివాహానికి ఆర్దిక సహాయం



చేయాలని గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షులు అక్కెనపెల్లి నర్సయ్య గ్రామ వాట్సప్ గ్రూప్ లో పోస్ట్ చేయగ స్పందించిన గ్రామస్తులు సుమారు లక్షా ఎనభైవేలు అందజేశారు. అట్టి డబ్బులతో అమ్మాయికి రెండు తులాల పుస్తెలతాడు, అరతులం చెవులకమ్మలు గురువారం అమ్మాయి ప్రతానానికి అక్కెనపెల్లి నర్సయ్య ఆద్వర్యంలో అందజేశారు. రాజకీయాలకు ,కులమతాలకు అతీతంగా గ్రామస్తుల సహాయాన్ని సమత బందువులు అబినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 20 వేలు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు 10 వేలు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం 10 వేలు , లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ 10 వేలు , మాజీ ఉప సర్పంచ్ 2 వేల రూపాయలను పంపగా గ్రామస్తులు వల్లంభట్ల రవీందర్ రావు, ఉప సర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, గురువారం పెళ్లి కూతురు సమతకు అందజేశారు, ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య, దామెర్ల పిచ్చయ్య, దామెర్ల వీరయ్య, అక్కని పెళ్లి నరసయ్య, కంబాల వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ సెంటర్ ను ప్రారంభించిన తోట అలివేలు

అడ్డగూడూరు/ఏప్రిల్ 26(ప్రజాకలం ప్రతినిధి )

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో శ్రీ శ్రీనివాస స్వచ్ఛంద సంస్థ చైర్మన్ తోట అలివేలు చక్రపాణి ఆధ్వర్యంలో



వారి తల్లి తండ్రులు పాశం యాదగిరి అంజమ్మ కుట్టుమిషన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఉపాధి కోసం కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభించామని తద్వారా మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని వారే స్వశక్తితో ఎదిగే అవకాశం ఉందని, కావున మహిళలంతా కుట్టు మిషన్ నేర్చుకొని ఉపాధి అవకాశాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

## వివాహానికి చేయూత

వలిగొండ ఏప్రిల్ 27 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన దేశబోయిన అండాలు ఐలయ్య దంపతుల కుమార్తె మహేశ్వరి వివాహం సుంకిశాల శ్రీ వేంకటేశ్వర స్వామి పంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ వివాహానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం వదువు కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,సుక్క యాదయ్య,జంగం శంకరయ్య,నోముల శేఖర్, తదితరులు పాల్గొన్నారు



## భీంగల్ లో శ్రీ భారతి విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమ్ గల్:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 26:20ఏళ్ల విరామం తర్వాత పట్టణానికి చెందిన శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భీమ్ గల్ పట్టణంలోని నంది గల్లీలో గల శివ గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏం రా, ఒరేయ్ అన్న సంబోధనలతో వేదిక వేడుకగా మారింది. 2004-05 విద్యా సంవత్సరాల విద్యార్థులు సంఘటితంగా ఏర్పడి అప్పట్లో తమకు విద్యాబోధనలు నేర్పిన గురువులను ఆత్మీయంగా సత్కరించుకోవడం విశేషం. బద్రి జలజ, అభిసింగ్ సంగీత, ఆరె కవిత, శారద, సునిత, కంకణాల రాజేశ్వర్, సంతపురి చంద్రశేఖర్, బొదిరె అశోక్, మేష రాజేశ్వర్, కొండుక ప్రకాష్, పండర్కర్ అమర్ రావు, ధర్ల బాబుల్ మున్నగు, వెంకట్రావు ఉపాధ్యాయులను సన్మానించారు. పాత మిత్రుల కలయి కను సన్మాన గ్రహీతలైన ఉపాధ్యా యులు అభినందించారు. గురువుల ఆశీర్వాదాలు పొందారు. పాత విద్యార్థులందరూ వారు చేస్తున్న వివిధ హొదాలతో సంబంధం లేకుండా కుల మత రహితంగా ఒకటిగా వేడుక నిర్వహించడం ప్రశంసనీయం. ఒకరి కొకరు పలకరిం చుకొంటూ ఎంతో ఆత్మీయంగా గడిపిన మధుర క్షణాలు ప్రతి ఒక్కరి హృదయాలలో హత్తుకు న్నాయి. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనాటి ఉపాధ్యాయుల బోధనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు సుంకరి సురేష్,యాదగిరి వంశీ, కాశర్ల వినోద్,తోట సతీష్, వాక మహేష్, పాకాల రవి, గంగం నరేష్, నీలం తుకారం, దయ్య అనిల్, అరె సంతోష్, తిరునగరి రాకేష్ మున్నగు, సుప్రియ ,నఖిత, నదియా, లావణ్య, నవనీత, వనిత, ఈశ్వరి ,ప్రవళిక ,ప్రతిభ, అనిత ,నవీణ ,కవిత, సాయమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ




గజ్వేల్:26 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆద్వర్యంలో జగ్గయ్య గారి శ్రీనివాస్ సౌజన్యంతో కీర్తి శేషులు భూమయ్య జ్ఞాపకార్థం అంబలి పంపిణీ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ కోశాధికారి వెంకటేష్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి అధ్యక్షతన అంబలి పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సిద్ధిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అంబలి ఆరోగ్యానికి చాలా మంచిది అని అంబలి పంపిణీ నిర్వాహకులను అభినందించారు. అలాగే పార్టీలకి అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఆర్యవైశ్యులు నిలుస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని వాసవి క్లబ్ ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసి ప్రజల పొందుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, రాజశేఖర రెడ్డి, గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్, ఆర్యవైశ్య నాయకులు భద్రయ్య, తోట బిక్షపతి కైలాస ప్రభాకర్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సతీష్, ఉప్పల కృష్ణమూర్తి, కాశీనాథ్, గంగా రమేష్, లక్ష్మణ్, బచ్చు రవి, శివకుమార్, గంజి లక్ష్మయ్య, సంపత్, ప్రసాద్, నితీష్ , మహేందర్ గాందే రామేష్, గాందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సేవ కోసం వస్తున్నా ఆశీర్వదించాలి

### -మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డి



గజ్వేల్:26 ఏప్రిల్
(ప్రజా కలం ప్రతినిధి )

నీళ్లు ఉన్నా ఇవ్వలేని దుస్థితి, కరెంట్ ఉన్నా. సరఫరా చేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యం చెందిందని మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. జగదేవపూర్ లో పీర్లపల్లి మాజీ సర్పంచ్ అంకిల్ల యాదిరెడ్డి ఏర్పాటు చేసిన రుద్ర ట్రేడర్స్ ను ఎమ్మెల్సీ డాబీ వంటేరు యాదవ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ లో గోదావరి జలాలు పారించి తాగు, సాగు నీటి గోస తీర్చిన ఘనత కేసీఆర్ కె దక్కిందన్నారు. మాసాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందింద న్నారు. గ్యారంటీలు అమలు చేయక పోగా, ఉన్న కరెంటు, నీళ్లు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లేని లోటు నేడు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మాయ మాటలు చెప్పిన రఘునందన్ రావుకు దుబ్బాక ప్రజలు బుద్ది చెప్పారని, ఎంపీ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు.. జిల్లా సిద్దిపేట కలెక్టర్ గా ఉన్న పరిపాలనా అనుభవం తో మీ పనులు సులభంగా పరిష్కారతాయన్నారు.. నా లెక్క యువతీ యువకులను తీర్చి దిద్దడం కోసమే గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు..ప్రతి నియోజక వర్గంలో యువతీ యువకులకు ఉచితంగా కోచింగ్ కేంద్రాలు, వృత్తి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి నిరుపేదలకు ఉచితంగా అందిస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుణ గుణాలను చూసి ఓట్లెయ్యాలని ఆయన కోరారు. జగదేవపూర్ ప్రజలతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ఇక్కడి అభివృద్ధి లో తన భాగస్వామ్యం ను గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కి ఇచ్చిన మెజారిటీ తనకు ఇవ్వాలని కోరారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ శ్రేణులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ లా గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలని కోరారు. అలాగే నిరుపేద యువతీయువకులకు మేలు చేసే విధంగా ఏర్పాటు చేయనున్న 100 కోట్ల ట్రస్టు ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## నాయకులనుంచి బూత్ ఏజెంట్ వరకు గట్టిగా కృషి చేయాలి - ఇంచార్జ్ బండి రమేష్.

మూసాపేట్ : కార్యకర్తల సమన్వయమే పార్టీకి శ్రీరామరక్ష అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మూసాపేట డివిజన్లోని పార్టీ నాయకులు కార్యకర్తలతో మూసాపేటలో గురువారం రోజున ఆయన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పార్టీ ఓటు తో పాటు న్యూట్రల్ ఓటర్స్ ను కూడా ఆకర్షించేలా నాయకులనుంచి బూత్ ఏజెంట్ వరకు గట్టిగా కృషి చేయాలని సూచించారు కార్యకర్తలు. ఇంటి దగ్గర ఉన్న ఓటరును బూత్ దగ్గరకు తీసుకొచ్చి ఓటు వేయించుకునే బాధ్యత కార్యకర్తలదే అన్నారు. కార్యకర్తలు సూచించిన సూచన సలహాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ పేర్కొన్నారు సమావేశంలో నాయకులు పెంటయ్య, తూము శ్రీనివాస్, తూము ఎల్లారావు తూము వేణు, తూము సంతోష్, కొప్పిశెట్టి రాఘవేంద్ర, మనోజ్ ,నారాయణ, వెంకటేష్ ,చున్ను పాషా, తదితరులు పాల్గొన్నారు



## నూతన వధువు కి ఆర్థిక సహాయం అందజేసిన రమేష్ ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:26 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం లోని మార్కుక్ గ్రామానికి చెందిన దాసముల్ల లక్ష్మి కీ''శే సత్యయ్య కుమార్తె పూజా వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వర్గల్ తాజా ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారు

## ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 26

జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరమర్శించారు అర్ధరాత్రి బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలానికచెందిన ఓ కుటుంబం36 మంది తో డీసీఎం వాహనంలో వర్ని



మండలం బడాపాడు దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ రూరల్ మండలం కొత్త పెట్ క్రాస్ రోడ్డు వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా 15 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఏరియా హాస్పిటల్ తో పాటు వివిధ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .చికిత్స పొందుతున్న వారిని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి పరామర్శించి , బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టు మార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ లో మాట్లాడినారు.చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి.ప్రభుత్వం స్పందించి చనిపోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల అన్నారు..

## సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం- రామకోటి రామరాజు

గజ్వేల్:26 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం కోసం వేలాది భక్తులచే ఒడ్లను ఒలిపించి గోటి తలంబ్రాలుగా సిద్ధం చేపిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం. శుక్రవారం నాడు శేషసాయి మోక్షమందిరంలో గోటి తలంబ్రాలు




అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి 150 కిలోల గోటి తలంబ్రాలను అందించిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి సంస్థకు దక్కిందన్నారు. అదే సంకల్పంతో గజ్వేల్ లో జరిగే సీతారాములకు కూడా గోటి తలంబ్రాలు అందిచాలని భక్తుల కోరిక మేరకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, యెల్లు రాంరెడ్డి, శేషసాయి భక్తబృదం వారు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకి పుస్తె మట్టెల పంపిణి

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 26.

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే మానవత్వం ఉంటుందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కో ఆప్షన్ రహీముద్దీన్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గల్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వధువు విహహానికి పుస్తె మట్టెలు పంపిణి చేసిన మండల అధ్యక్షులు, జిల్లా కోప్షన్ రహిమోదిన్. నిరుపేద కుటుంబానికి చెందిన వధువు మీనా గత ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందరు. తల్లి సాలమ్మ కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేది. విషయం తెలుసుకున్న రహిమోదిన్ మానవత్వంతో ఆదుకోవడం జరిగింది. మానవత్వంతో పుస్తె మట్టెలను అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఇంటర్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన రావిరాల విద్యార్థిని తలారి శ్వేత

**మహేశ్వరం,బాలాపూర్, ఏప్రిల్ 26, (ప్రజా కలం)**


బాలాపూర్ మండల కేంద్రం బాలాపూర్ లోని చైతన్య జూనియర్ కాలేజీలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న రావిరాల కి చెందిన తలారి శ్వేతకి రాష్ట్రంలోని రెండవ ర్యాంకు (436/440) రావడం జరిగింది. కళాశాల యాజమాన్య చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో చదువుకు క్రమశిక్షణకు చాలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా శ్వేత లాంటి అమ్మాయి చాలామంది అమ్మాయిలకు ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న రావిరాల గ్రామానికి సంబంధించిన పెద్దలు యువకులు శ్వేతకి అభినందనలు తెలిపారు.

## తుక్కుగూడలో నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు



**మహేశ్వరం, ఏప్రిల్ 26, (ప్రజా కలం)**


నూతనంగా ఏర్పాటు చేసిన కేఎస్జి పెట్రోలు బంక్ ను మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు ప్రారంభించారు. తుక్కుగూడ - శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డులో ఏర్పాటు చేసిన బంక్ లో ప్రత్యేక పూజలు చేసి... యజమాని కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంతంలో అనేక సంస్థలు రావటం సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కంటేకార్ మధుమోహన్, అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, ఫ్లోర్ లీడర్ ఎరుకల శివకుమార్ గౌడ్, కౌన్సిలర్లు రాజమోనీరాజు, జాపాల సుధాకర్, బోధ యాదగిరిరెడ్డి, స్వామి గౌడ్, బాలరాజు, ఆంజనేయులు, శివప్రసాద్ రెడ్డి, రాజు, గజ్జల బాలరాజు, గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు, బంక్ యాజమాన్యం కళ్లెం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## భారత్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, ప్రజా కలం**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ శంషాబాద్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన భారత్ ను నూతన పెట్రోల్ బంక్ ను తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు



సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. తుక్కుగూడ వేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, తుక్కుగూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్లు రవి నాయక్, రెడ్డిగళ్ళ సుమన్, సప్పిడి లావణ్య రాజు, సూర్యగిరి ఎల్లమ్మ చైర్మన్ రెడ్డిగళ్ళ సుమన్,ఉప్పునూతల శ్రీనివాస్,బుచ్చిరెడ్డి, పెట్రోల్ బంక్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కేల్ ఖతం

# కారు కార్ఖానాకు

### - రోడ్ షోలో కీలక వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం ప్రతినిధి)**




పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రోడ్ షో ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, వారి జేబులో కాంగ్రెస్ కండువాలు పెట్టుకొని తిరుగుతున్నారని మును గోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి శుక్రవారం పోచంపల్లిలో రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కారు కార్ఖానాకు వెళ్తుందని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ఖేల్ కతం అయ్యిందని అన్నారు. హరీష్ రావు కి ప్రజలు ఇప్పుడు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు .దళితున్ని ముఖ్యమంత్రి చేయకుంటే మీ మామ కెసిఆర్ తల నరుక్కుంటానని అన్నాడని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితులకు మూడెకరాల భూమి ఎక్కడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, తడక రమేష్, భారత లవకుమార్, భోగ విష్ణు, మోటే రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

### -కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి

**మహేశ్వరం (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అద్వర్యం లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం, అల్మాస్గూడ లోని 3వ వార్డు శ్రీ సాయి బాలాజీ టౌన్షిప్ లోఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ విద్యా సంస్థల్లో

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

### - ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

### - ముఖ్యమత్రి రేవంత్ రెడ్డికి బాలల హక్కుల సంక్షేమ సంఘం

### - (బి హెచ్ ఎస్ ఎస్) విజ్ఞప్తి.

కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఈ విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆన్లైన్ లో విజ్ఞాపన పత్రం సమర్పించినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం(బి హెచ్ ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు.

బెల్టుషాపుల్లాగ ఒకే పేరుతో పలు బ్రాంచీలతో వందల సంఖ్యలో పుట్టుకొస్తున్న కళాశాలలు, పాఠశాలల బ్రాంచ్ లను నియంత్రించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అదే సందర్భములో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక వసతులు కల్పించి, ఉపాధ్యాయ అధ్యాపకుల ఖాళీలు అన్నీ భర్తీచేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ప్రజలు కష్టపడి సంపాదించిన తమ ఆదాయాలు అన్నీ విద్యా వైద్యం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ మాట్లాడుతూ... కొన్ని కార్పొరేట్ కాలేజీలు, స్కూళ్లు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ రూ.3లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సిటీలో వందల సంఖ్యలో అక్రమంగా బ్రాంచులు పెట్టి వాటిని నడుపుతున్నారని వారన్నారు. కళాశాలలు, పాఠశాలకు వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ప్రయివేట్ విద్యాసంస్థలు తమ వ్యాపార పోటీలో భాగంగా తల్లిదండ్రులను మభ్యపెట్టడంలో భాగంగా తరగతులు నిర్వహిస్తున్నారని వారన్నారు. కాలేజీ అడ్మిషన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకముందే కార్పొరేట్ కాలేజీలు బ్రోకర్లను పెట్టి పదో తరగతి విద్యార్థుల అడ్రస్ తీసుకొని ఇంటింటికి వెళ్లి మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నాయని మండిపడ్డారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను అడ్డగోలుగా దోచుకుంటున్నాయని వారు అన్నారు. అనుమతులు ఇచ్చే వరకే ఇంటర్ బోర్డు, విద్యాశాఖ పరిమితం అయ్యాయని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇంటర్ చదివే వారిలో అత్యధికలు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులేనని.. వీరికి ఫీజులే ప్రధాన సమస్యగా మారిందన్నారు తమ ఆదాయాన్నంతా ఫీజులకేవెచ్చిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ కాలేజీలు, స్కూళ్లలో ఫీజులు చెల్లించ లేక అనేక మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని రఘునందన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. నియంత్రణా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



**- ఇంజమూరి రఘునందన్**
బాలల హక్కుల సంక్షేమ సంఘం
(బి హెచ్ ఎస్ ఎస్)

## మహేశ్వరంలో జోరుగా సాగుతున్న ప్రచారం

### -మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**మహేశ్వరం, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం కేంద్రం లో 3వ వార్డు లో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని భారతదేశ పార్లమెంటుకు పంపాలని బలహీన వర్గాలకు అండదండలు గా ఉండే మన బీఆర్ఎస్ అభ్యర్థి మన రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ వెనుకబడిన కులాలను అభివృద్ధికై ఎల్లవేళలా పోరాటం చేస్తున్న



పోరాటయోధుడు కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలవాలని మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ - కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్ ముదిరాజ్, మహాసభ మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్, పిఏసిఎస్ డైరెక్టర్ పోల్కం బాలయ్య,కడమొని ప్రభాకర్, మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ సలీం ఖాన్, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు కటికల శ్రీనివాస్ ముదిరాజ్, ఒగ్గు లింగం యాదవ్,మహేశ్వరం గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు మిద్దింటి యాదగిరి బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు సంజయ్ దేశ్ముఖ్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మహేశ్వరం మండల్ జనరల్ సెక్రెటరీ షేక్ హాజీ బాబా, పార్టీ సీనియర్ నాయకులు మోతే కృష్ణ, చిప్పిశెట్టి శ్రీశైలం,కటికల మహేందర్ ముదిరాజ్, వద్దిశీను యువ నాయకులు పేయ్యల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### రంజిత్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన తుక్కుగూడ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్

**మహేశ్వరం, (ప్రజా కలం)**

రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుక్కుగూడ మున్సిపల్




మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ అన్నారు. తుక్కుగూడ మున్సిపల్ పరిధిలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని తుక్కుగూడ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి చూసి ఓటు వేయాలని ఆమె కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎంతగానో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని సమత ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మహిళా ప్రచార కమిటీ అధ్యక్షుడు సునీత బాల్ రాజ్

**బాలాపూర్, మహేశ్వరం, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ చౌరస్తాలో గల శివాలయం నందు పూజ కార్యక్రమాలు నిర్వహించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి పి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహిళా ప్రచార కమిటీ అధ్యక్షులు సునీత బాల్ రాజ్ ఉపాధ్యక్షులు శ్రీమతి సిద్దాల లావణ్య, మహిళా కమిటీ ఆధ్వర్యంలో మీర్‌పేట్ ఏరియాలో ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమం భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ శ్రీ అర్కల భూపాల్ రెడ్డి ,కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,మీర్‌పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,నాయకులు మహిళా అధ్యక్షులు, నాయకురాళ్లు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.




Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com